THE ANDHRA PATRIKA MADRAS.

తెలుగు మెఱుగులు
గ్రంథకర్త:
శ్రీ కేతూరి ప్రభాకరశాస్త్రి
వెల రు 2/- తపాలాఖర్చులు 0-8-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

ఆంధ్రపత్రిక

3/7/86

శ్రీమద్భగవద్గీత
గ్రంథకర్త శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
ఆరవ ముద్రణము
వెల రు 4-0-0 పోస్టేజి రు 0-10-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd. No M 1118 సంపుటం 38 సంచిక 51 FOUNDER : DESODHARAKA K NAGESWARA RAO బుధవారం 23-5-1951 వెల 1 అణా

నూనెసమస్యపై అమెరికా సలహాను నిరాకరిస్తూ పర్షియా ప్రకటన

జూన్ నెల ఆఖరున నేపాల్‌కు 'చిన్న పార్లమెంటు'

మంత్రివర్గ మార్పులు కూడా జరిగే సూచన

న్యూఢిల్లీ, మే 21 'చిన్న పార్లమెంటు' పేరుతో వ్యవహరిస్తూ, ప్రభుత్వంమీద అజమాయిషీ చలాయించే నేపాలుసలహాసంఘం జూను నెల ఆఖరుకు ఏర్పడబోతున్నది

ఆ సంఘంలో మొత్తం 42 మంది సభ్యులుంటారనీ, అందులో పదిమంది మంత్రులూ, 6 గురు మహారాజా నియమించేవారూ ఉంటారనీ తెలుస్తున్నది

మంత్రివర్గంలో మార్పులుకూడా ఆవేళకు పూర్తి అయిపోవచ్చు ప్రస్తుత మంత్రివర్గం మంచి రాణావర్గంవారి నిద్దరినీ కాంగ్రెసు వర్గంవారి నిద్దరినీ వదలివేసారని తెలుస్తున్నది జారీ ప్లాన్లలో పార్టీకేమీ తొందర లేకుండా, మంత్రి వర్గానికి విస్తృతస్వరూపం కలిగే విధంగా వేరేవారిని ఎన్నుకొంటారు

మంత్రివర్గంలో తూర్పు పడమర నేపాలుల ప్రతినిధులను చేర్చుకోవాలని నేపాలు ప్రధాన మంత్రి ఉద్దేశపడుతున్నారు

నేపాలు సమస్యను గురించి ఢిల్లీలో జరిగిన త్రిపక్ష సంభాషణల ఫలితాలు ఇక్కడి నేపాలీ కాంగ్రెసువర్గంవారికి మనస్కరించినట్లు కనబడదు అని "ఏమంత తృప్తికరంగా లే" నని వారు భావిస్తున్నారు

"రాణాలతో రాజీ అనేది లే"దని ఇది వరకే తీర్మానించి, రాణా ప్రతినిధులతో పాటుగా పదవుల్లో ఉండిపోవడంకూడా తప్పని నిశ్చయించుకొన్న నేపాలీ కాంగ్రెసువారు ఇప్పుడు కాంగ్రెసు మంత్రులు వేరే విధంగా నిర్ణయించడం బట్టి, క్లిష్టస్థితిలో చిక్కుకొన్నారు

మొత్తం మీద, నేపాలీ కాంగ్రెసువారు, ఢిల్లీ సంభాషణల ఫలితాలపు తృప్తిపడినట్లు కనబడదు రేపటిరోజున వారి వైఖరిలో జరగవున్న నేపాలీ కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో ఈ విషయాన్ని గూర్చి విపరీతమైన తర్జనభర్జనలు జరుగుతాయని అనుకొంటున్నారు

నేపాలీ జాతీయ కాంగ్రెస్ సమావేశం

లక్నో, మే 21 ఏర్పడబోతున్న నేపాలు సలహాసంఘానికి జరగబోయే ఎన్నికల్లో పాల్గొనడమా కూడదమా అనే ప్రశ్నను తేల్చుకోవడానికి తన పార్టీ తాలూకు సర్వసభ్య సమావేశం ఖాట్మాండులో జూన్ మొదటివారంలో జరగవున్నదని నేపాలీ జాతీయ కాంగ్రెసు అధ్యక్షుడైన డి ఆర్. రెజ్మీగారు ఇవాళ ఇక్కడ చెప్పారు

సలహాసంఘంలోని మొత్తం 42 సీటాలపైకి 10 మంత్రుల స్థానాలూ, రాజావారి తరపు 6 స్థానాలూ పోతే మిగిలిన 26 సీటాలకూ బహిరంగసమావేశాల్లో వోటింగు జరుగుతుందనీ ప్రతిజిల్లానుంచి ఒకని చొప్పున తీసుకొంటారనీ రెజ్మీగారు తమ ప్రకటనలో చెప్పుకొచ్చారు.

పాకిస్తాన్‌లో 'హిందూస్తాన్ హమారా' పక్షస్థాపన

న్యూఢిల్లీ, మే 21 ఇండియా పాకిస్తాన్‌లను మనుష్యుడియుల పరిపాలన క్రిందకు తెచ్చే లక్ష్యంతో పాకిస్తాన్‌లో "హిందూస్తాన్ హమారా" అనే మూడవ రాజకీయ పక్షం స్థాపించబడినదంగతి ప్రభుత్వానికి తెలుగుపని డాక్టర్ బి బి కేస్కార్ ఈ రోజున పార్లమెంటులో చెప్పారు

ఇండియా పాకిస్తాన్‌లను పునరైక్యం చేయడానికి కృషి చేస్తామంటూ హిందూ మహాసభ చేసిన ప్రకటనను ఆధిక్షేపిస్తూ పాకిస్తాన్ ప్రభుత్వం ఎట్టి సందేశం పంపలేదని అయన సూచించారు

14 లక్షల టన్నుల విదేశీ ధాన్యం

—(o)—

గత ఐదు నెలలలో ఇండియాకు దిగుమతి

న్యూఢిల్లీ, మే 21 మే 16 వతేదీతో అంతమైనవారంలో ఇండియాకు విక్రయించుండి 85 300 టన్నుల ఆహార ధాన్యాలు చేరినట్లు తెలుస్తున్నది దానితో ఈ ఏడాది జనవరి 1 వ తేదీ లగాయతు ఇప్పటివరకు విదేశాలనుండి ఇండియాకు చేరిన ఆహారధాన్యాల మొత్తం 13 95 000 టన్నులని తెలుస్తున్నది

అదే కాలంలో దేశంలో సేకరించబడిన ఆహారధాన్యాల మొత్తం 13 69 850 టన్నులు

హాంకాంగులో నిలుపుదల చేసిన 40 విమానాలు

కమ్యూనిస్టుచైనాకు చెందుతాయని ప్రధాన న్యాయాధిపతి తీర్పు

హాంకాంగు మే 21: లోగడ ఒక జాతీయవాద చైనా సంస్థ యాజమాన్యంక్రింద ఉన్న 40 విమానాలు ఇప్పుడు కమ్యూనిస్టు చైనా ప్రభుత్వానికి చెందుతాయని ప్రధాన న్యాయాధిపతి సర్ జెరాల్డ్ పాత్ నేడు తీర్పు చెప్పారు

కమ్యూనిస్టు చైనాప్రభుత్వాన్ని బ్రిటన్ పరిగణించడానికి ఒక నెలముందు ఆ విమానాలను అమెరికాలో రిజిస్టర్ అయిన ఒక విమాన రవాణాసంస్థ విక్రయించడం జరిగినది హాంకాంగులో ఉన్న ఆ 40 విమానాలు కమ్యూనిస్టు చైనాప్రభుత్వానికి దక్కకుండా చేసే ఉద్దేశ్యంతో ఆ విక్రయం జరిగినదని ప్రధాన న్యాయాధిపతి తమ తీర్పులో ప్రకటించారు

హాంకాంగు సుప్రీం కోర్టులో సర్ జెరాల్డ్ చెప్పిన తీర్పులో ఇంకా ఇలా ఉన్నది — "అమెరికాలో రిజిస్టర్ అయిన సివిల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్టు సంస్థ ఆ విమానాలు తనకు చెందుతాయని బుజువుపరచలేక పోయినది"

హాంకాంగులోని కైటాక్ విమానాశ్రయంలో 1949 అక్టోబరు నెలనుండి నిలుపుచేయబడిన 71 విమానాలలో అధికంకూడా ఉన్నవి వాటిపై యాజమాన్యం ఎవరిదో తేలేవరకు వాటిని అక్కడనే ఉంచవలసినదని హాంకాంగు గవర్నరు లోగడ ఉత్తరువులు జారీ చేశారు

కడ తీర్పుపై అప్పీలు చేసుకొనడానికి ప్రధాన న్యాయమూర్తి రెండు నూనూల వ్యవధి ఇచ్చారు

సివిల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్టు సంస్థ చేసిన దావాపై విచారణ మార్చి 27 వ తేదీన ముగిసినది

అంతరంగిక వ్యవహారాలలో జోక్యమేనని నిరసన

గనుల ప్రాంతంలో కొత్త గవర్నర్లు ప్రధాని మొసాదిక్ ఆదేశం

టెహరాన్ మే 21 నూనె పరిశ్రమ వివాదాన్ని సంప్రదింపులద్వారా బ్రిటన్‌తో పరిష్కరించుకోవలసినదని అమెరికా చేసిన సూచనను తన అంతరంగిక వ్యవహారాల్లో జోక్యం కలిగించుకోవడంగా భావిస్తున్నానని పర్షియా ప్రభుత్వం నేడు ప్రకటించినది ఆ ప్రతిపాదనను పర్షియా ప్రభుత్వం నిరాకరించినది

నూనెన జాతీయంచేసే సమస్యను గురించి చర్చించేనిమిత్తం ఒక రాయబారవర్గాన్ని పంపుతానని బ్రిటన్ చేసిన ప్రతిపాదనను కూడా పర్షియా నిరాకరించవచ్చునని ఇక్కడి బ్రిటిష్‌వర్గాలు చెపుతున్నారు అట్లా నిరాకరించబడినప్పుడు బ్రిటన్ ఈ వివాదాన్ని అంతర్జాతీయ న్యాయసాలానికి ప్రతిపాదించవలసి వస్తుందని తెలియజేయవచ్చునని ఇక్కడ భావించడ మవుతున్నది

అమెరికా రాయబారికి నిరసన సందేశం

పర్షియా విదేశాంగమంత్రి సకీర్ కాజెమినీ రాత్రి అమెరికన్ రాయబారి డా॥ గ్రేడీకి అమెరికా ప్రభుత్వవైఖరిని నిరసిస్తూ ఒక సందేశాన్ని అందజేశారు

"పర్షియా నూనెసమస్య విషయమై అమెరికా ప్రభుత్వ ప్రకటన అందులోని కొన్ని మాటలధోరణీ ఇరానీయరాల్లో చాలా ప్రతికూలభావాన్ని కలిగించినవి రెండు రోజుల కిందటివరకూ అమెరికన్ అధికారులే ఈ సమస్యపై తటస్థంగా ఉండగలమని ప్రకటిస్తూ వచ్చారు కాని ఇప్పుడు సంప్రదింపులద్వారా పరిష్కారి కోసమవడం చాల

(2-వ పేజీ చూడుడు)

పశ్చిమ యూరప్‌లో ట్రూమన్ పర్యటన?

వాషింగ్టన్ మే 21 అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ త్వరలోనే పశ్చిమ యూరపులో అధికార రీత్యా పర్యటన చదలుపుతున్నారనీ ఈ సందర్భంలో ఆయన తన రాజకీయ సైనిక సలహాదారులతో సంప్రతి పులు జరుపుతున్నారనీ రేడియో వ్యాఖ్యాత డ్రూపియర్సన్ నేడు ప్రకటించాడు

ఆయన ఇంకా ఇలా పకటించాడు:- ప్రాన్సు అధ్యక్షుడు విన్సెంట్ అరియోల్ ట్రూమన్‌ను ప్రాన్సుకు ఆహ్వానించాడు దానిని పురస్కరించుకుని ఉత్తర అట్లాంటిక్ సంధి రాజ్యాలన్నీ దర్శించాలని అధ్యక్షుడు తలపుతున్నారు

పియర్సన్ రేడియోలో పై విషయం ప్రకటించిన తదుపరి వైట్‌హౌస్‌కు తన్నిహితమైన అధికార వర్గాలవారు దానిపై వ్యాఖ్యానించడానికి నిరాకరించారు

జర్మనీ సైన్య రాహిత్య సమస్య

డిప్యూటీల ఏకీభావం

బాన్ మే 21 జర్మనీని సైనికుల రహితగా చేసే సమస్యమీద అగ్రరాజ్య విదేశాగమంత్రులు చర్చించాలని చేసిన అంగీకరించడంతో, అగ్రరాజ్యాల డిప్యూటీలు తమ సంప్రదింపుల్లో చాలా ముందడుగు వేయగలిగారని చెప్పవచ్చును

విదేశాంగ మంత్రుల సమావేశపు ఎజెండాలో జర్మన్ నిస్సైన్యీకరణాన్ని రెండు చోట్ల చేర్చడానికి డిప్యూటీలు అంగీకరించారు మొదట ఉపోద్ఘాతంలో ఒకసారీ తరువాత అంతర్జాతీయ ఆయుధాల తగ్గింపు సమస్యకు వెనుక మరొకసారీ విదేశాంగ మంత్రులు దీనిమీద చర్చిస్తారు

టిటో సైన్యంలో నాజీ అమెరికన్ అధికారులు

కోమిన్‌ఫారమ్ పత్రిక ఆరోపణ

లండన్, మే 21 యుగోస్లావియాలో మార్షల్ టిటో అధిపత్యంక్రింద 10 లక్షల మంది సైనికులు ఉన్నారనీ ఆ సైన్యంలో మాజీ నాజీ అధికారులు అమెరికనులు అధికారులుగా ఉన్నారనీ కోమిన్‌ఫారమ్ పత్రిక ఈ రోజున ప్రకటించినది టిటో సైన్యాలు ఆల్బేనియా తదితర కమ్యూనిస్టు రాజ్యాల సరిహద్దులలో సమీకరింపబడి ఉన్నాయని కూడా ఆ పత్రిక ఆరోపణ చేసినది

టిటోసైన్యాలు ఆల్బేనియా సరిహద్దులను ఇరవైరకు 150 పర్యాయాలయినా ఉల్లంఘించినవని కూడా ఆ పత్రిక ప్రకటించినది

కమ్యూనిస్టు అగ్రనాయకుల అరెస్టువల్ల ప్రజలకు భయంతగ్గి ధైర్యం హెచ్చింది

తెలంగాణాలో ఆచార్య వినోబాభావే పర్యటన

ప్రయోజనాలు సంస్థానప్రభుత్వ కార్యదర్శి వివరణ

హైదరాబాదు, మే 21, "నామటుకు నేను అమలోంటున్నమాట చెప్పవలసివస్తే ఆచార్య వినోబాభావేగారు కల్లోలిత తెలంగాణా ప్రాంతంలో చాలా ఉపయోగకరమైన పనిచేస్తున్నారు" అని హైదరాబాదు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి యల్ జి రాజ్యాధ్యక్షుడు నేటి సాయంత్రం జరిగిన పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో చెప్పారు. "ప్రభుత్వం వారుకూడా ఇదే అభిప్రాయమే పడుతుంటారని నాభావం" అనికూడా ఆయన అన్నారు

ఇప్పటికి 36 రోజులబట్టీ ఆచార్యవినోబాభావేగారు తెలంగాణాలోని కల్లోలిత జిల్లాల్లో కాలినడకయాత్ర సాగిస్తున్నారు భూములులేని బీదవారికి పంచిపెట్టమంటూ ఇంతవరకు దాదాపు 3500 ఎకరాల భూమిని తెలంగాణాలోని ఉదార ప్రజలు వినోబాభావేగారి పరంగా దానం చేశారు

"కమ్యూనిస్టు అగ్రనాయకులైన రాజా బహదూరుగౌడు, మఖం మొహియుద్దీన్‌గార్లను అరెస్టు చేసినదిలగాయతు కల్లోలిత ప్రాంతంలోని ప్రజలలో కొంత స్థైర్యం క్రమేణా పొడగట్టుతూ పెంపొందుతూ వస్తున్నది అయిదారు నాయకులను గురించి ఏమిదిర్య తీసుకోవాలో ప్రభుత్వం బాగమీయింకా నిర్ధారణ చేయలేదు కల్లోలిత ప్రాంతంనుంచి వస్తున్న వర్తమానాలనుబట్టి చూస్తే సంఘ విద్రోహుల మూలంగా అప్రాంత లో కవబడుతూ వచ్చిన నేరాలసంఖ్య తగుముఖం పట్టినట్లు స్పష్టమవుతున్నది" అని చోంశాఖ కార్యదర్శి నరేంద్ర బహదూరుగారన్నారు ఆ గోష్ఠిలో ఆయనకూడా పాల్గొన్నారు

ఎ ఐ సి సి కార్యదర్శి మోహన్‌లాల్ గౌతమగారు శోరినప్రకారం, మొన్న మే ప్రారంభం వరకూ హైదరాబాదు ప్రభుత్వం వారి కార్యకలాపాలపై సంగ్రహ సమీక్షను భారత జాతీయ కాంగ్రెసుకు హైదరాబాదు ప్రభుత్వంవారు పంపించారని కూడ రాజబాజేగారన్నారు

ఇంతవరకూ పరిసానంలో సంఘావసర వస్తువుల అక్రమ నిల్వలకూ దొంగవర్తకాలకూగాను ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం కింద డిటెయిను చేయబడినవారు సుమారు పాతిక మంది ఉంటారనీ కొన్నాళ్ళ క్రితంవరకూ హైదరాబాదు సంస్థానంలోని వివిధ జెయిల్లలోనూ కలిసి మొత్తం సుమారు 3 వేల మంది ఉండేవారనీ, ఇప్పుడు అందులో కొందరిని బేషరతులపై ఇంక కొంత మందిని షరతులమీద వదలిపెట్టి వేయగా ఇప్పుడుఇక్కడి డెటిన్యూల సంఖ్య 600 కు మించివుండదనీ రాజబాజేగారు చెప్పారు

తనకుమాలిన ధర్మంగా కృష్ణాజిల్లా నుంచి లక్షటన్నుల బియ్యం ఎగుమతి

బందరు బెజవాడ మొదలైనపట్టణాలలో ఆహారపరిస్థితి క్లిష్టంగా మారే సూచన

బందరు మే 21

ప్రభుత్వంవిర్నయించిన ఎగుమతి కోటా మేరకు ఉన్నంతమటుకు ఊడ్చిపంపడమే అధికారులు తమపనిగా పెట్టుకొన్నందున, జిల్లాలో మిగులు ధాన్యం నిల్వలు హరించిపోతున్నవనీ జూన్ నెలమంచి, ఇన్‌ఫార్మల్ రేషనింగు పట్టణాలన్నీ బయటి ప్రాంతాలనుండి దిగుమతులపై ఆధారపడవలసి వస్తుందనీ తెలియవచ్చింది 1951 సం॥ నుంచీ కృష్ణాజిల్లానుండి తిరుగుజిల్లాలకు 120 వేల టన్నుల మిగులు బియ్యం రవాణాకావాలని కోటా నిర్ణయింపబడింది ఈరవాణా కావలసిన కోటాకు మించుమరె, గత నెలాఖరువరకు సుమారు 1 లక్ష టన్నుల బియ్యం సముద్రమీదను, రైళ్లమీదను రవాణా చేయబడినట్లు తెలుస్తున్నది ఏప్రెల్ నెలాఖరుకే విజయవాడ కాలూకాలాని అదనపు బియ్యం నిల్వలు ఖర్చు చేశారని, బెజవాడ చుందలగు పట్టణాల ప్రజలు తమకు కావలసిన బియ్యంకొరకు, గత 20 రోజులనుండీ దివిశాలూకా మిల్లులపై ఆధారపడవలసివచ్చినట్లు తెలియవచ్చింది

బందరు, దివిశాలూకా మిల్లుల నుండి, యీ వారం 5 వేల టన్నుల బియ్యం రైళ్లమీద రవాణా చేయాల్సి ఉన్నది బందరులోని మిల్లుల నిల్వలు యీ వారంలో పూర్తిగా రవాణాచేయబడు తుండట ఇన్‌ఫార్మల్ రేషనింగు అనులలో ఉన్న బందరు చుందలగు పట్టణాలకు కావలసిన బియ్యం పరిమాణంలో అప్పుడే కోతలు ప్రారంభించినట్లు, రవాణాకావలసిన కోటాను ధరీచేయ దలచడమే ఇందుకు కారణమైనట్లు తెలుస్తున్నది

ప్రస్తుతంరవాణాచేయబడుతున్న బియ్యం పరిమాణం బట్టి చూస్తే ఇన్‌ఫార్మల్ రేషనింగ్ పట్టణాలు జూన్ 2 వ వారం నుంచీ జిల్లా బయటనుండి దిగుమతులపై ఆధారపడవలసి వస్తుందని తెలుస్తున్నది ఇక పల్లెలలో రైతులు కొనివారినంగతి చెప్పనవసరమే లేదు గత 4 నెలలునుంచీ బందరులో గోధుమల సప్లయి లేనందున 8 ఔన్సులు రేషన్ మాత్రమే ప్రజలకు యిస్తున్నారు త్వరలో

మార్షల్ ప్రణాళికకు 200 కోట్ల డాలర్లు

వాషింగన్, మే 21 మార్షల్ ప్రణాళిక రీత్యా ఇతరదేశాల సహాయానికిగాను 200 కోట్ల డాలర్లకుపైగా మంజూరు చేయమని అధ్యక్షుడు ట్రూమన్ మరి రెండు మూడు రోజులలో అమెరికా కాంగ్రెసును అభ్యర్థించనున్నారు

అమెరికా మిత్రదేశాలకు ఆర్థిక సైనికసహాయాలు చేయడానికి కూడా ఎక్కువ మొత్తాలు కావాలని ఆయన కాంగ్రెసును అభ్యర్థిస్తారు

హైద్రాబాద్‌లో బాధ్యతాయుతప్రభుత్వ స్థాపన ఎన్నికల అనంతరమే సాధ్యం

పార్లమెంటులో గోపాలస్వామిఅయ్యంగార్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మే 22 నేడు భారత పార్లమెంటులో హైదరాబాద్ సంస్థానంలో బాధ్యతాయుత ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే విషయం ప్రస్తావనకు వచ్చింది

ఎం రత్నస్వామిగారు వేసిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, సంస్థానశాఖా మంత్రి గోపాలస్వామి అయ్యంగార్ యీ విధంగా అన్నారు

"బాధ్యతాయుత ప్రభుత్వం అన్న పదానికి శాసన సభకు బాధ్యతవహించే ప్రభుత్వం అన్న అర్థం అయితే, ఇప్పుడు దానినిగురించి చర్చించేదేమీ లేదు శాసనసభ ఏర్పాటు అయిన వెంటనే, ప్రభుత్వం దానిపట్ల బాధ్యతతో వ్యవహరించగలదు ఈ ఏడాది చివరకు హైదరాబాద్‌లో కూడా మిగిలిన రాష్ట్రాలతోపాటు ఎన్నికలు జరుగుతవి"

సంస్థాన మంత్రివర్గ విస్తరణలో పాలూనవలసిందని చేసిన ప్రతిపాదనను సంస్థాన కాంగ్రెసు నిరాకరించినదన్నవార్త విషయమై ప్రశ్నించగా, ఆయన ఈ విధంగా జవాబిచ్చారు

"ఆ వార్తను నేను పత్రికల్లో చూశాను కాని అధికారరీత్యా వార్త రాలేదు"

ప్రశ్న సంసానంలో బాధ్యతాయుత ప్రజాపరిపాలనను నెలకొల్పే ఆవశ్యకతను గురించి కాంగ్రెసు రాయబారవర్గం మీకు హెచ్చరిక చేసినదా?

అయ్యంగార్ చేసినది అయితే శాసన సభ లేనంతవరకూ మంత్రులను ఎక్కువ బాధ్యతాయుతంగా తేలేము

అమెరికా ధాన్యంసప్లయి బిల్లు

తీవ్రమైన మార్పులు చేయడానికి శాసనసభ్యుల భగీరథప్రయత్నాలు

వాషింగ్టన్ మే 22 ఇండియాకు ఆహారధాన్యాలు పంపాలనే బిల్లును వీలైతే తొక్కిపెట్టడానికీ, లేకపోతే అథమం కొన్ని తీవ్రమైన మార్పులు చేయించడానికీ దిగువ శాసనసభలో కొందరుసభ్యులు భగీరథ ప్రయత్నాలు చేస్తున్నారు ఆహారధాన్యాల బిల్లుమీద ఇవ్వాళే దిగువసభలో చర్చ ప్రారంభం అవుతుంది

బిల్లును ప్రవేశపెట్టడానికి ముందు, దీనిని చర్చించడం శుక్రమమేనంటూ ప్రభుత్వం సభలో ఒక నియమాన్ని ప్రతిపాదిస్తుంది, వీలైతే ఆమోదించేలా సాగడం కూడా చేయ్యాలని తమ ఆశయమని ఒక డెమొక్రాట్ సభ్యుడు ప్రకటించాడు కాని ఈ ప్రయత్నం కొద్దిమంది లేదాలో విఫలమై తీరుతుందనీ బుధవారం సాయంత్రానికి బిల్లుమీద వోటిగు జరగవచ్చుననీ రాజకీయ పరిశీలకులు కొందరు నమ్మకంగా చెబుతున్నారు

అయితే బిల్లుకు ప్రతిపాదించే సవరణలు నెగ్గుతాయా నెగవా అనేమాటమాత్రం వీరు చెప్పలేకుండా ఉన్నారు దక్షిణప్రాంత డెమొక్రాట్ సభ్యుడు ఇ ఇ కాక్స్ తాకాకు ప్రత్యామ్నాయబిల్లును ప్రతిపాదించబోతున్నాననీ, ప్రతిపాదించటమే కాక ఈ బిల్లును గెలిపించగలవనే నమ్మకం తనకు ఉందనీ, ఈ వేళ ప్రకటించాడు

ఆయన ప్రతిపాదించబోయే బిల్లులోని ప్రధానాంశాలు లివి —

1 ఆహారధాన్యాల కింద యిచ్చే అప్పుకు ప్రభుత్వపు బిల్లులో చెప్పినట్లు 35 ఏళ్లమీద కాక 6 ఏళ్లలోగానే భారత ప్రభుత్వం తీర్చివెయ్యాలి

2 భారత ప్రభుత్వం తాను తీసుకున్న అప్పులో కొంతమేరకు అణుశక్తి ఉత్పాదనకు పనికివచ్చే మోనజైట్, జనుము, పెండలైన కీలకపదార్థాలను సప్లయి చెయ్యాలి

దిగువ సభలో ఈ వేళ చర్చకు రాబోతున్న బిల్లులో ఈ కీలకపదార్థాల ప్రస్తావన ఎక్కడా లేదు

సెనేటు ఆమోదించిన బిల్లులో, కాక్స్ బిల్లులో లాగానే కీలక పదార్థాల సప్లయి చెయ్యాలని నిర్దేశించబడింది, కానైతే అప్పు తీర్చటానికి మాత్రం సెనేట్ బిల్లు ప్రభుత్వం కోరుతున్న 35 ఏళ్ల గడువు ఇచ్చింది

ప్రభుత్వం తమ బిలును యథాతథంగా పాసు చేయించాలని గట్టి పట్టుదలతో వుండి, వ్యతిరేకులు ప్రతిపాదించే సవరణలను ఓడించగలదనీ కాని వోటింగులో పెద మెజారిటీ రాకపోవచ్చుననీ ప్రభుత్వపక్షీయులు అంటున్నారు

గుంటూరులో బిందెడునీళ్లు 2 అణాలు

ఈక్షామానికి తట్టుకోలేక ప్రజలవలస

గుంటూరు మే 22 ఈ పట్టణంలో నీటికి కరవేర్పడింది పట్టణంలో కొన్ని ప్రాంతాలలో బావులు పూర్తిగా దొండిపోయినవి ఎక్కడ నీరు దొరుకుతుందా అనిఅన్వేషించుకొంటూ ప్రజలు యితర ప్రాంతాలకు వలస పోతున్నారు

బిందెడు మంచినీళ్లు రెండణాల చొప్పున అమ్ముతున్నారట

కాంగ్రెసువాదుల సమైక్యతకు కృషి

ప్రత్యేక ఎ ఐ సి సి విషయమై పరిశీలన టాండన్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 21 కాంగ్రెసు వాదులను సమైక్యంచేసే ప్రయత్నంలో అఖిల భారత కాంగ్రెసు సంఘాన్ని ప్రత్యేకంగా సమావేశపరచమని కోరుతూ కొందరు ఆ కాంగ్రెసు సభ్యులు పంపిన లేఖ తనకు చేరినదని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పురుషోత్తమదాస్ టాండన్ నేడు ప్రకటించారు ఆయన ఈరోజున ఢిల్లీకి తిరిగివచ్చారు

ఈ ప్రతిపాదనను పరిశీలించగలనని, ఈ విషయంతోనూ, తదితర విషయాలతోనూ చర్చించే నిమిత్తం కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గం త్వరలో సమావేశం జరుపవచ్చునని ఆయన చెప్పారు

మధ్యప్రాచ్యరక్షణలో కెనడా పాల్గొనదట

కామన్వెల్తు చర్చలకు హాజరుకాదని సూచన

అట్టావా మే 21 మధ్యప్రాచ్యరక్షణకు జరిగే ఏర్పాట్లలో కెనడా పాల్గొనే అవకాశం లేదని యిక్కడి అధికారవర్గాలవారు చెబుతున్నారు ఇతర ప్రాంతాల రక్షణ సన్నాహాలలో కెనడా పాల్గొంటూ ఉండడమే దీనికి కారణమట

అందువల్ల మధ్యప్రాచ్యరక్షణకు సంబంధించిన వ్యవహారాలపై చర్చించడానికిగాను జరిగే కామన్వెల్తు సమావేశంలో కెనడా రక్షణశాఖామంత్రి బ్రూస్ క్లార్క్ పాల్గొనడం సంభవం కాదని వారు సూచిస్తున్నారు

మధ్యప్రాచ్య ప్రాంతీయ రక్షణకు సంబంధించిన రాజ్యాలు మాత్రమే ఆ సంభాషణలలో పాలొనవచ్చునని తెలుస్తున్నది అయినప్పటికీ కెనడా తరపున ఒక పరిశీలకుడు ఆ సమావేశంలో పాల్గొని, ఒకనివేదిక సమర్పిస్తారనీ, దానిని కెనడా మంత్రివర్గం పరిశీలిస్తుందనీ ఈ వర్గాలవారు చెబుతున్నారు

యుగోస్లావియాకు విదేశాల ఆయుధాలు

బెల్‌గ్రేడ్, మే 21 అంతర్జాతీయ పరిస్థితి విషమిస్తున్న కారణంచేతను కమిన్‌ఫారమ్ దురాక్రమణకు పూనుకోవడంచేతను పశ్చిమ రాజ్యాలనుండి ఆయుధాలు దిగుమతి చేయడానికి యుగోస్లావియా నిశ్చయించినదని డెప్యూటి రక్షణశాఖామంత్రి నేడు ప్రకటించారు

పేరుగాంచిన రేడియోలు

HGEC రేడియోలు

(ఇండియాలో తయారైనవి)

సంగ్రహ వివరణ

మాడల్ HRB 5 డ్రై బ్యాటరీ మాడల్ — అయిదు క్రొత్త ముల్లార్డు రకముల వాల్వులు అనగా DK 40 సెంటాగ్రిడ్ కన్వర్టర్, DF 91 ఒకటవ I F ఆంప్లిఫయర్, DF 91 రెండవ I F ఆంప్లిఫయర్, DAF 91 డిటెక్టర్ మరియు A F ఆంప్లిఫయర్, DL 92 పవర్ ఔట్‌పుట్ అందమైన కొయ్యపెట్టె" హ్రస్వతర్గ P M స్పీకర్, 3 బ్యాండ్సు స్టాండర్డు బ్రాడ్‌కాసు యింకను 2 షార్టు వేవ్ బ్యాండ్సు, 18 నుండి 550 మీటరు వరకు బ్యాటరీ కాక రు 315/-

మాడల్ HRU 5 ఏసి/డిసి మాడల్ — మూడ్ ఐతోనున్ను 6 వాల్వు పనితోనున్ను రేడియో వాల్వు సూపర్ హెటరోడైన్, అందమైన కొయ్యపెట్టెలో అమర్చబడి బది 2 షార్టు 1 మీడియం వేవ్ రేంజ్-18 550 మీటర్లు- హెచ్చు శబ్దగ్రహణ శక్తి విశిష్టతకలిగి ఉష్ణప్రదేశములకనుగుణంగా ఇండియాలో ప్రత్యేకంగా తయారు చేయబడినవి AC/DC కి పనికివచ్చును రు 315/-

దిగువ సోల్ సోల్ ఇండియా (సంస్థానములతో సహా) డిస్ట్రిబ్యూటర్లకు ఏకైక డిస్ట్రిబ్యూటర్లకు డీలర్‌షిప్‌కు డీలర్లమంది ఎంక్వయిరీలు కోరబడుచున్నవి

ప్రీమియర్ రేడియోస్ లిమిటెడ్,
118, ఆర్మీనియన్ వీధి, మద్రాసు
(కోసోర్ రేడియోలకు గూడ దక్షిణంఇండియాకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు)

జనరల్ ఎన్నికలు

శ్రీ గోపాలరెడ్డి ప్రకటన

నుదరాసు, మే 22 జనరల్ ఎన్నికలు మొదట అనుకున్న కార్యక్రమము ననుసరించి నవంబరు - డిసెంబరు నెలల్లోనే జరుగవలెనని ఇండియా ప్రభుత్వమునుండి మదరాసు కవున్సిల్ చేసిన తీర్మానమునకు అధికారరీత్యా సమాధానము అందిందని ఆర్థిక మంత్రి గోపాలరెడ్డిగారు నేడు విలేఖరుల గోష్ఠిలో చెప్పారు

మదరాసుప్రభుత్వము ఎన్నికలు డిసెంబరున జరిగిన పొకర్యముగ వుండునని తెలిపి తదనుగుణముగ ఎన్నికలకు చిత్తు కార్యక్రమము కూడ తయారైనదని కూడ రెడ్డిగారన్నారు ఎన్నికలు డిసెంబరు 12 నుండి 31 లోగ జరపుటకు మదరాసు ప్రభుత్వమువారు కార్యక్రమము చేసినపసంగతి పాఠకులకు విదితమే

సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ మే 21 దొంగవ్యాపారం చేసినందుకు ప్రివంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద నిర్బంధింపబడిన ఢిల్లీ వ్యాపారస్థులు నలుగురు సుప్రీంకోర్టుకు హెబియస్ కార్పస్ పెటిషన్లు దాఖలుచేయగా, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు వాటిని కొట్టివేశారు.

టెండరు

గుంటూరు జిల్లా బోర్డు ఆఫీసు

గుంటూరు జిల్లా బోర్డు సెంట్రలు

ఆయుర్వేద ఫార్మసీకి 1951—52-వ సంవత్సరమునకు కావలసిన జంతు ఖనిజ, వనమూలికలు ఎండువి, పట్చివి, నీసాలు డబ్బాలు, బిరడాలు సరఫరాచేయుటకు సీల్డు టెండర్లు 31—5—51 తేది సాయంకాలము 5 గంటలలోగా జిల్లా బోర్డు ఆఫీసునకు పంపవలయును లోగడ ప్రచురణ ప్రకారము పంపబడిన టెండర్లు రద్దు చేయబడినవి

ఎవిమి దరాలు రుసుమును మునియార్డరు ద్వారా గాని పోస్టు బిళ్లలు గాగాని శ్రీ గుంటూరు జిల్లా బోర్డు సెక్రటరిగారికి పంపినవారికి టెండరు నమూనాలును తత్సంబంధమైన విధులుగల పట్టియు పంపబడును

మ. గురవా రెడ్డి
17-5-51 వైసు ప్రెసిడెంటు

కావలెను

సంస్థానములో వివిధజిల్లాలలో ఉన్న

బాలకుల పారిశ్రామిక పాఠశాలలలో ఈక్రింది వృత్తివిద్యలు నేర్పే టెక్నికల్ టీచర్ల స్థానాలకొరకు దరఖాస్తులు కావలెను అధ్యయనము మెకానికల్ మరియు ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లలో గాని, లేక ఎలక్ట్రికల్ ఇంజనీరింగులో గాని, గ్రాడ్యుయేట్లు గాగాని, లేక దానికి సమానమైన అర్హతలు కలవారుగా గాని ఉండవలెను టెక్నికల్ టీచర్లకు హోలీ రూ 180 7 1/2-225- ఇ బి 10-325 గ్రేడు ఇవ్వబడును వృత్తి విద్య నేర్పే ఉపాధ్యాయులకు హోలీ రు95 4 155 ఇ బి 5-180 గ్రేడు ఇవ్వబడును

స్మిత్తీ	సూపరీ అండ్ బ్రిక్-లేయింగ్
ఫిటింగ్	మోటార్ మెకానిక్
కార్పెంటరీ	ఎలక్ట్రో ప్లేటింగ్
కేబర్క్	ఎలక్ట్రిషియన్
పేయింగ్	టేలరింగ్
మెషీన్ షాపు	బిరిరీవర్క్

టెక్నికల్ టీచర్ల స్థానములకొరకు దరఖాస్తుదార్లు రెండుసంవత్సరములకు తక్కువ లేకుండా అనుభవ పరిజ్ఞానము కలిగి ఉండవలెను వృత్తి విద్యలు నేర్పే ఉపాధ్యాయులు మిడిల్ స్కూల్ పరీక్షా ప్యాసై సక్రమమైన అప్రంటీస్ పనిచేసిన వారుగా గాని లేక చేతిపనిలో మూడు సంవత్సరములు తక్కువలేని సక్రమ శిక్షణను పొందిన వారుగా గాని ఉండడమేకాక ఆ తరువాతి కూడా మూడు సంవత్సరములకు తక్కువ లేకుండా క్రాఫ్ట్సుమెన్‌గా గాని లేక క్రాఫ్ట్సు టీచర్లుగా గానీ అనుభవ పరిజ్ఞానము సంపాదించినవారుగా ఉండవలెను

హైదరాబాదు సంస్థానములో ఉన్న ప్రాంతీయ భాషలను, తెలుగు, మరాఠీ కన్నడం ఈ మూడు భాషలలో ఒక భాష తెలుపును వ్రాయును మాట్లాడునూ శక్తి గల అభ్యర్థులకు మొదటి అవకాశము ఇవ్వబడును

అభ్యర్థులు స్వయముగా గాని లేక మూడు అణాల స్టాంపులతో సహా కవరు దరఖాస్తులు ఈ క్రింద సంతకముచేసిన అధికారికి పంపి వారికుండే నిర్ణీత దరఖాస్తు ఫారాలు పూర్తి దరఖాస్తులు 1951 వ సం॥ జూన్ 4-వ తేదీ వరకు పంపవలెను ఇతర యోగ్యతలు అన్నీ సమానముగా ఉన్నప్పుడు హైదరాబాదు సంస్థానపు ముల్కీలకు మొదటి అవకాశము ఇవ్వబడును

సి. వి. డి. మూర్తి
స్పెషల్ ఆఫీసర్
సాంకేతిక వృత్తివిద్యాశాఖ,
హైదరాబాదు డక్కన్

ఇదిగో!! వక్కని సంతానం కుటుంబ జీవనానికి భాగ్యం॥ ఆరోగ్యమైన జనం దేశమాతృ సౌభాగ్యం—॥ చర్మవ్యాధులు దుష్టగుణాలు ఆరోగ్యం పొందాలంటే—82 సంవత్సరాల అనుభవంగల మాతో సలహా చేయండి—॥

రెడ్డి అండ్ కో (Regd)
గోపాలపురం P O తూ॥ గో॥ జిల్లా
పయా తణుకు



గంటల పంచాంగం

ఖర సం॥ వైశాఖ బ॥ తృతీయ
1951 వ॥ మే 23 బుధవారం
బు॥ కృతీయ రా 12 6 మా రా 9 59 వర్జ్యం
సా 7 51 ల 9 16 కు రాత్ర 8-34 ల 9 59కు
బ॥ చవితి మే 24 గురువారం
గు॥ చవితి రా 8 49 పూసా సా 7 29 వర్జ్య
ఉ 6 34 ల 8 0 కు రాత్ర 2 49 ల 4 17 కు

ఆంధ్రపత్రిక

ఒకరు చేయని యెవరి చిత్ర పరచని
ఉత్సాహము తన సువంబున కగు వా
నొడుంకు పనిచేయుటనికి పరాయణము
పరమదర్శనపరమం కె న్ (మహాభారతము)

ఖర సం॥ వైశాఖ బ॥ తృతీయ
బుధవారం

పరియా

నూనె పరిశ్రమను జాతిపరము చేయుటనుగూర్చి బ్రిటిష్ ప్రభుత్వముతో ఏర్పడిన తగాయిదాను రాజీ పద్ధతిన పరిష్కరించుకొనవలసినదని అమెరికా యోగిన సలహాను పర్షియా ప్రభుత్వము తిరస్కరించుటతో మధ్యప్రాచ్య పరిస్థితులు పూర్తిగ విషమించినవి ఆంగ్లో ఇరానియన్ నూనె కంపెనీకి న్యాయమైనట్టి పరిహారము చెల్లించి కంపెనీ ఆస్తిని పర్షియా ప్రభుత్వము స్వాధీనము చేసుకొనుట తథ్యము ఈ కార్యక్రమమును జయప్రదముగ నిర్వహింపజాలని ఏ ప్రభుత్వము పర్షియాలో ఒక్క క్షణముకూడ అధికారము నందుండజాలదని గడచిన అయిదారుమాసముల సంఘటనలు స్పష్టముచేసెను స్థిరమైనప్రభుత్వము లేక దేశమునందు అరాచకపరిస్థితులు ఏర్పడుట బ్రిటన్‌కుగాని, అమెరికాకుగాని క్షేమముగాదు పర్షియాలో అరాచకపరిస్థితులుఏర్పడిన ఉత్తరక్షణమున రష్యా 1921 ఒడంబడికను పురస్కరించుకొని టెహరాన్‌కు సేనలనుపంప సిద్ధముగనున్నదని పర్షియన్ పత్రికలు హెచ్చరించెను తమ్ము బెదరించుటకే ఈ పత్రిక లిట్టి ప్రచారమును ప్రారంభించెనని లండన్, వాషింగ్టన్ వర్గములు భావింపవచ్చును కాని కొరియాలో చైనా ప్రమేయముగురించి వారి అభిప్రాయములు, అంచనాలు సరియైనవి కావని, ఋజువైన అనంతరముకూడ పర్షియా విషయమై వీరిట్లు అభిప్రాయపడుట వింతగ కన్పించును

నూనె ఉత్పత్తికి సంబంధించినంత వరకు పర్షియా ప్రభుత్వమునకు సర్వాధికారమొసగి, మిగత వ్యవహారమునంతను ఆంగ్లో-ఇరానియన్ నూనెకంపెని నిర్వహించుట ఇరువక్షములకు సమ్మతముగ నుండివచ్చునని బ్రిటిష్ ప్రముఖులు కొందరుసూచించియుండిరి కాని బ్రిటిష్‌ప్రభుత్వమే ఇందులకునుముఖముగ లేదు బ్రిటన్ నూనె పరిశ్రమను జాతిపరముచేయుటకు పర్షియాకు అధికారము గలదని, ఇపుడు పర్షియా ప్రభుత్వము సంకల్పించిన చర్య చట్టసమ్మతిమేనని అంగీకరించినగాని ఆంగ్లో ఇరానియన్ కంపెనీ సంబంధించిన ఇతర వ్యవహారములపై రాజీసంప్రతింపులకు అవకాశములేదు అమెరికా ప్రమేయమువలన పరిస్థితిలో ఏ మాత్రము అభివృద్ధికన్పించుటలేదు బ్రిటన్, అమెరికాలుకలసి వ్యవహరించుటవలన అరబ్ రాజ్యములలో కూడ బ్రిటిష్, అమెరికను వ్యతిరేకత హెచ్చగల ప్రమాదమేర్పడినది

బ్రిటన్‌గాని, అమెరికాగాని కేవలము చట్టముల ప్రకారము ఎవరికి ఎంత అధికారముగలదు అను విషయముపై వాదోపవాదములను కొనసాగించుటకంటే, వాస్తవికదృష్టితో ఈ సమస్యా పరిష్కారమునకు పూనుకొనవలసియుండెను బ్రిటన్ అంతర్జాతీయ న్యాయస్థానమునకు ఫిర్యాదు చేయవచ్చును కాని పర్షియా ప్రభుత్వము పార్లమెంటు తీర్మానమును అమలుజరుపుటకు ప్రయత్నించిన, బ్రిటన్ అట్టి ప్రయత్నమును ప్రతిఘటించిన సంఘర్షణతప్పదు ఆ సంఘర్షణను నివారించుటకే అటు అమెరికాగాని, ఇటు బ్రిటన్‌గాని ప్రయత్నింపవలెను సంఘర్షణ తప్పనిసరియైన రష్యాప్రమేయము తథ్యము కొరియాలో చైనా, పర్షియాలో రష్యా, బ్రిటన్, అమెరికాల సైనికబలమును ప్రతిఘటించుట సంభవించిన తృతీయ సంగ్రామము ప్రారంభమైనట్లే భావింపవచ్చును చైనాపైద్వితీయరంగమును ప్రారంభింపవలెనని మెకార్థర్ చేసిన ప్రతిపాదనను తిరస్కరించిన అమెరికా అధికారవర్గములు రెండవరంగమును ఎదుర్కొనవలసివచ్చును ఈ ప్రమాదమును నివారించగల వివేకముగాని రాజనీతిజ్ఞతగాని బ్రిటన్, అమెరికా ప్రభుత్వములకు ఉన్నట్లు కన్పించదు

రష్యాసైనికదళములను పంపితమ వ్యవహారములలో జోక్యము కిల్గించుకొనుటకు అనుకూలమగు పరిస్థితులను కల్పించుటకు తమ దేశమునకు ఎంతమాత్రము క్షేమకరము గాదని పర్షియా ప్రభుత్వమూ ప్రజలుకూడ గ్రహింపవలెను

'చైనా పట్ల అమెరికా విధానం మారదు'

విదేశాంగశాఖ ప్రతినిధి ప్రకటన

వాషింగ్టన్, మే 21 చైనాపట్ల అమెరికా విధానం యింతమాత్రమూ మారలేదనీ, దూరప్రాచ్య వ్యవహారాలమంత్రి డీన్‌రస్క్ మొన్న శనివారంరాత్రి చేసిన ఉపన్యాసానికి కొందరు తీసిన అర్థాలు కేవలం నిరాధారాలనీ అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి మైఖేల్ మ్యూర్‌హెడ్ యీ వేళ యిక్కడ ఉద్ఘాటించాడు

పెకింగు ప్రభుత్వ వ్యతిరేకులను అమెరికా పూర్తిగా శుద్ధపరచేస్తుందనీ చైనాప్రజలు నిజంగా స్వతంత్రులు కావాలను కుంటే, ప్రపంచంలోవారికి తెలియజేయడమూ, ప్రోత్సాహమూ లభించకపోవనీ డీన్‌రస్క్ ఆ ఉపన్యాసంలో అన్నాడు. క్రితంరాత్రి కాబ్‌టౌట్ దీనికి వ్యాఖ్యానంచేస్తూ, చైనాలో కమ్యూనిస్టు ప్రభుత్వానికి వ్యతిరేకంగా విప్లవం లేవదీయాలని అమెరికా కోరుతున్నట్టు డీన్‌రస్క్ ఉపన్యాసాన్ని బట్టి అర్థం అవుతున్నదనీ, అమెరికా విదేశాంగశాఖ విర్వచించిన విధానానికీ, ఇప్పుడు డీన్‌రస్క్ అంటున్న మాటలకూ తూర్పు పడమరల కున్నంత వ్యత్యాసం వుందనీ అక్షేపించాడు దీన్నిబట్టి చైనాపట్ల అమెరికా విధానం మారిపోయిందని భావించవలసివస్తోందనిన్నీ ఆయన అన్నాడు

మ్యూర్‌హెడ్ దీనికి సమాధానం యిస్తూ ఇలా చెప్పాడు "అమెరికా చైనాలో అంతర్యుద్ధం ప్రేరేపించ దలచిందనే భావం డీన్‌రస్క్ ఉపన్యాసంలో యెక్కడాలేదు పెకింగు ప్రభుత్వం చైనా ప్రజలకు ప్రాతినిధ్యం వహించజాలదనేమాట అమెరికా మొదట్నుంచీ అంటున్నదే; ఇందులో కొత్త ఏమీలేదు పోతే, చైనా జాతీయ ప్రభుత్వాన్నే అమెరికా గుర్తిస్తుందనీ జాతీయ ప్రభుత్వానికి అమెరికా సహాయం చేస్తున్నదనీ డీన్‌రస్క్ యింకో మాట అన్నాడు ఇందులోకూడా అసత్యమైనది గాని అమెరికా ప్రభుత్వ విధానానికి వ్యతిరేకమైనదిగాని లేకమైనా లేదు"

కమ్యూనిస్టు దేశాలకు ఆయుధసామగ్రి నిషేధం

ఆర్థిక సహాయ కార్యక్రమానికి అమెరికా షరతు

వాషింగ్టన్, మే 21: కమ్యూనిస్టు దేశాలకు యుద్ధసామగ్రిని సప్లయిచేసే రాజ్యానికి దేనికీ అమెరికా ఆర్థికసహాయం చేయకూడదని చెబుతూ, ప్రతిపాదించబడిన ఒక సవరణను అమెరికా ఎగువ దిగువ సభలు రెండూ ఈవేళ ఆమోదించినవి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఒక ఆర్థికబిల్లుకు ఈ సవరణ ప్రతిపాదించారు బిల్లు ఈ సవరణతో సహా అధ్యక్షుని సంతకంకోసం వైట్‌హౌస్‌కు పంపింది ఈ బిల్లునుబట్టి యీ సంవత్సరానికి అమెరికా వివిధ ఆర్థికసహాయం పొందుతున్న ప్రతిదేశమూ కమ్యూనిస్టుదేశాలకు యుద్ధసామగ్రి పంపటం లేదని రుజువు చేసుకోవలసి వుంటుంది

బిల్లు శాసనమైన 15 రోజులక్రిందట ఈ కొత్త నిబంధన అమలులోకి వస్తుంది, కొరియా యుద్ధం కొనసాగుతున్నంతకాలం ఈ నిబంధన అమలులో వుంటుంది ఈ నిబంధన ఆర్థిక సహాయ కార్యక్రమానికే గాని మిలిటరీ సహాయ కార్యక్రమానికే వర్తించదు నేషనల్ సెక్యూరిటీ కౌన్సిలువారు కొన్ని దేశాల విషయంలో ఈ నిబంధనను అవసరమైతే సడలించ వచ్చును

సుచేతా కృపలానీ

న్యూఢిల్లీ, మే 22 శ్రీమతి సుచేతా కృపలానీ తూర్పుజోన అధికార రీత్యా కాంగ్రెసు సభ్యత్వానికి కాంగ్రెసు సంఘాలలో సభ్యత్వానికి తన రాజీనామా సమర్పించారు

ఈ సందర్భంలో అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ టాండన్‌కు ఒక లేఖ వ్రాశారు

డిటెన్యూలకు ఓటింగు హక్కు

పార్లమెంటు చర్చ వివరాలు

న్యూఢిల్లీ మే 21 వచ్చే ఎన్నికలలో డిటెన్యూలకు వోటింగు హక్కులు ఇస్తూ భారత పార్లమెంటు నేడు నిర్ణయంచేసింది దీనివలన డిటెన్యూలకు ఎన్నికలకు అభ్యర్థులుగా నిలిచే హక్కుకూడా దానంతట అదే సంక్రమించగలదని పార్లమెంటు సభ్యులలో అనభవజ్ఞులైన టి టి కృష్ణమాచారిగారు చెప్తున్నారు

ప్రజాప్రాతినిధ్య రెండవ బిల్లులో డిటెన్యూలకు ఈ అవకాశం లేదు వారికి ఈ హక్కును ఇవ్వాలని జస్టిస్ రాయ్ కపూర్ గారు సవరణను ప్రతిపాదించగా న్యాయశాఖామంత్రి అంబేద్కర్ గారు దానిని ప్రతిఘటించారు "వోటింగు హక్కుఉన్న ప్రతివ్యక్తికీ దానిని వినియోగించుకునే హక్కు ఉండాలని నేను అభిలషిస్తాను అయితే చట్టాన్నిపట్టి, డిటెన్యూలకు హక్కులను ఉపయోగించే అవకాశంలేదు కనుకనే సవరణను ప్రతిఘటిస్తున్నాను" అని ఆయన అన్నారు

కృష్ణమాచారిగారు సవరణను గట్టిగా సమర్థిస్తూ, "న్యాయస్థానం ఎదటికి తీసుకునివచ్చే ధైర్యంలేకుండా నిర్బంధంలో ఉంచినవారి వోటింగు హక్కులను మీరు తొలగించటానికి వీలులేదు" అని ఉద్ఘాటించారు

సవరణను వోటింగుపెట్టగా నెగిసింది

అప్పుడు, డిటెన్యూలు వోటుచేసే పద్ధతిని వివరిస్తూ తానొక సవరణను ప్రతిపాదించగలనని అంబేద్కర్ గారు చెప్పారు

పోలింగ్ ఏజంట్ల అర్హతలకు సంబంధించిన అంశంలో అనర్హతలను సూచిస్తున్న క్లాజును తొలగించాలని మునీశ్వర్‌దత్ ఉపాధ్యాయగారు ప్రతిపాదించిన సవరణ కూడా ఆమోదించబడినది 'నిరక్షరులు విద్యార్థులను పోలింగు ఏజంట్లుగా ఉపయోగించే ఉద్దేశంతో ఈ ప్రతిపాదన చేశారు విద్యార్థులను రాజకీయాల్లోకి లాగటం వల్లనే వారు చాలా అపరాధం చేశారనీ, ఇంకా దానిని ఎక్కువ చేయవదనీ నేను హెచ్చరిస్తున్నాను అని అంబేద్కర్ గారు అన్నారు

చర్చ మొదట్లో ఆర్థరిత్య ఉపసంహరణకు చెందిన 86 వ క్లాజు రెండుసవరణలతో ఆమోదించబడినది 86 వ క్లాజు చర్చ లేకుండానే ఆమోదించబడినది స్టేట్ కౌన్సిల్స్, రాష్ట్రాల లెజిస్లేటివ్ కౌన్సిల్స్ మొదలయిన వాటి ఎన్నికల్లో అభ్యర్థుల నామినేషనుకు సంబంధించిన 87 వ క్లాజు నాలుగు స్వల్ప సవరణలతో ఆమోదించ బడినది 88 నుంచి 44 వ క్లాజువరకు చర్చ లేకుండానే ఆమోదించ బడినవి

45 వ క్లాజు పోలింగు ఏజంట్ల అర్హతలకు సంబంధించినది దీనికి ఉపాధ్యాయగారు సవరణ ప్రతిపాదించారు అనంతరం 46 నుంచి 58 వరకూ క్లాజులు ఆమోదించబడినవి

59 వ క్లాజు ప్రత్యేక పరిస్థితుల్లో వోటింగుచేసే పద్ధతులను నిర్వహిస్తున్నది డిటెన్యూలకు పోస్టుద్వారా వోటుచేసే హక్కు ఉండాలని కపూర్ గారు ప్రతిపాదించగా 61 వ క్లాజును ముందు సవరించాలని అంబేద్కర్ గారు అన్నారు అప్పుడది వోటింగు హక్కులనిస్తూ సవరింపబడినది

సభ వేటికి ముగిసినది

బుధవారానికి వాయిదా

న్యూఢిల్లీ, మే 22: ప్రజా ప్రాతినిధ్యపు రెండవబిల్లు క్లాజులపై సవరణల సందర్భంలో న్యాయమంత్రితో సభ్యులు సంప్రదించే అవకాశం ఇచ్చే నిమిత్తం పార్లమెంటు నేడు దానిపై చర్చను బుధవారం ఉదయానికి వాయిదా వేసినది

రాజ్యాంగ సవరణలో పత్రికాస్వాతంత్ర్యానికిస్వస్తి

ఏమాత్రం సమర్థనీయంకాదని సంపాదకుల సంఘ తీర్మానం

న్యూఢిల్లీ, మే 21 "రాజ్యాంగంలోని 19 (2) వ సూత్రానికి భారత ప్రభుత్వం ప్రతిపాదించిన సవరణ అవసరమైనదే కాక, ఆహ్వానీయమైనదని" తెలుపుతూ ఆ భారత పత్రికా సంపాదకుల స్థాయి సంఘం ఈవేళ ఒక తీర్మానం చేసింది పై సవరణను ఉపసంహరింప జేయటానికి ఆ భారత పత్రికా సంపాదకుల మహాసభ అధ్యక్షుడు చేస్తున్న ప్రయత్నాలను స్థాయి సంఘంవారు ఆమోదించారు పత్రికా స్వాతంత్ర్యాన్ని సంరక్షించటానికి తనకు ఉచితమని తోచిన విధంగా ప్రయత్నాలు కొనసాగించేందుకు అధ్యక్షునికి కమిటీవారు సర్వాధికారం యిచ్చారు ప్రభుత్వం తనవైఖరిని ఇప్పటికైనా మార్చుకోగలదనే ఆశను కమిటీవారు వెలిబుచ్చారు అధ్యక్షుడు దేశ బంధువు పత్రికా సంపాదకులు మహాసభ అధ్యక్షుడు చేస్తున్న ప్రయత్నాలను స్థాయి సంఘంవారు ఆమోదించారు పత్రికా స్వాతంత్ర్యాన్ని సంరక్షించటానికి తనకు ఉచితమని తోచిన విధంగా ప్రయత్నాలు కొనసాగించేందుకు అధ్యక్షునికి కమిటీవారు సర్వాధికారం యిచ్చారు ప్రభుత్వం తనవైఖరిని ఇప్పటికైనా మార్చుకోగలదనే ఆశను కమిటీవారు వెలిబుచ్చారు అధ్యక్షుడు దేశ బంధువు పత్రికా సంపాదకులు మహాసభ అధ్యక్షుడు శ్రీ గోపాలరెడ్డిగారు ఇంకా ఇలా చెప్పారు "కొరియా యుద్ధం విస్తృతమైతే మనశక్తికి మించిన యుద్ధంలో మనం చిక్కుకొనవలసి వస్తుందనీ, అనాదిగా మనం విజయం సాధించే అవకాశాలు ఉండవనీ పైశ్యాధిపతుల వరంవారి అభిప్రాయం

"మెకార్థర్‌ను బర్తరఫ్ చేయమని పైశ్యాధిపతుల వర్గం సూచించడానికి కారణాలు ఇవి :- (1) కొరియా యుద్ధం విస్తృతం కాకుండా నిరోధించాలన్న ప్రభుత్వ నిర్ణయంతో మెకార్థర్ ఏకీభవించలేదని ఆయన బహిరంగ ప్రకటనలవల్ల స్పష్టమైనది అందువల్ల మా ఉత్తరువులను జనరల్ మెకార్థర్ సక్రమంగా అమలుపరచడం అసాధ్యం కాగలదు ప్రభుత్వాదేశాలకు అనుగుణంగా వ్యవహరించే పైశ్యాధిపతి ఉండవలసిన అగత్యం ఏర్పడింది

(2) విధానాలకు సంబంధించిన ప్రకటనలను ప్రభుత్వం ఆమోదిస్తే కాని చెలువరించకూడదనే నిబంధనను మెకార్థర్ అతిక్రమించడం జరిగినది అంతేకాక, స్వతంత్రించి పైనా పైశ్యాధిపతులతో రాయబారాలు జరపడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన ఒక ప్రకటన చేశారు ప్రభుత్వస్థాయిలో అట్టి ప్రకటనచేసే ప్రతిపాదనను అధ్యక్షుడు ట్రూమన్ పరిశీలిస్తున్న సంగతి తెలిసినప్పటికీ ఆయన ఆదిశగా ప్రకటించారు

(3) పైశ్యాధిపతులు చేశంలోని ప్రజలు ఎన్నుకునే అధికారులక్రిందనే పని చేయాలని పైశ్యాధిపతుల వరంవారి అభిప్రాయం పైశ్యాధిపతుల వర్గంవారు ఈ సిద్ధాంతాన్నే అనుసరిస్తున్నారు మెకార్థర్ చర్యలవల్ల సివిలియన్ అధికారుల ఆధిపత్యానికి భంగం గలుగవచ్చునని మేము భయపడవలసిన అవసరంకలిగినది"

నియోజక వర్గములవిభజన

అధ్యక్షుని వుత్తర్వు వివరములు

మదరాసు, మే 22 ఈ రాష్ట్రమునకు సంబంధించి సంతవరకు అధ్యక్షుని వుత్తర్వు వల్ల నియోజక వరములలో మొత్తము సభ్యుల సంఖ్యలో ఏమీమార్పులు లేవని ఆరోగ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు తెలిపారు హరిజనస్థానములలో మాత్రము అధ్యక్షుడు ఓటర్ల సంఖ్యలను బట్టి పోయారనియూ హరిజనులు ఎక్కువగ వున్న చోటనే హరిజన స్థానములను ఏర్పాటు చేసియున్నారని చెప్పారు.

శ్రీ గోపాలరెడ్డిగారు ఇంకనూ ఇట్లు చెప్పారు విశాఖపట్నం పశ్చిమగోదావరి గుంటూరు, కర్నూలు, కడప, చంగల్పట్, ఉత్తర ఆర్కాట్, నీలగిరి ద, కెనరా, మలబార్ జిల్లాలలో అధ్యక్షుని ఉత్తరువులవల్ల నియోజక వరముల విభజనలలో మార్పులు ఏమీ లేవు మిగిలిన జిల్లాలలో నియోజక వర్గములు హద్దులలో మార్పులు ఏమీ లేవుగాని కొన్ని బహుళ నియోజక వర్గములను చీల్చి, కొన్ని ఏకసభ్య నియోజక వర్గములను కలిపారు

శ్రీకాకుళము జిల్లాలో కమిటీవారు షెడ్యూలు జాతుల స్థానములను పాలకొండ, పాతపట్నం నియోజక వర్గములలోనూ, కొండజాతుల స్థానమును పార్వతీపురము నియోజక వర్గములోనూ ఏర్పాటు చేశారు కాని అధ్యక్షుడు యీ ఏర్పాటును మార్చి షెడ్యూలు జాతుల సీట్లను చీపురుపల్లి, శ్రీకాకుళము నియోజకవరములలోనూ, కొండజాతుల సీటును పార్వతీపురములోను ఏర్పాటు చేశారు

మదరాసు నగరమునకు సంబంధించినంత వరకు షెడ్యూలు జాతుల అసెంబ్లీ సభ్యత్వమును థౌజండ్ లైట్సు నియోజక వరమునుండి చూళైకి మార్చబడింది పార్లమెంటు సభ్యత్వమునకు సంబంధించినంతవరకు మదరాసు, సైదాపేట తాలూకా తున్నత్తూరు ఫీర్కాలను కలిపి ఒక బహుళ నియోజకమగను మిగతా సెంగల్పట్ జిల్లాను మరొక బహుళ నియోజక వర్గముగ నిర్ణయించారు

పంజాబ్ మంత్రివర్గ పునర్నిర్మాణం

కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు ఆదేశాలు

న్యూఢిల్లీ మే 21 పంజాబ్ ప్రముఖ మంత్రితోను అసెంబ్లీ కాంగ్రెసుపార్టీలోని వ్యతిరేక పక్షనాయకులతోను సంప్రతింపులు జరిపి, పంజాబ్ మంత్రివర్గాన్ని పునర్నిర్మించవలసినదని కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు గతరాత్రి డాక్టర్ గోపీచంద్ భార్గవాను ఆదేశించినట్లు తెలుస్తున్నది ఈ క్రింద సూచించిన అనుసరిని మంత్రివర్గంలో చేర్పుకొనమని పార్లమెంటరీబోర్డు ఆదేశించినదట

(1) చౌదరి కృష్ణగోపాలదత్తు (2) సర్దార్ స్వరణ్ సింగు (3) సర్దార్ నరోత్తమ్‌సింగు (4) చౌదరి షేర్ సింగు (5) డాక్టర్ ప్రకాశ్‌కౌర్ ఆరవస్థానంలో డాక్టర్ భారవా ఎన్నుకునే హరిజన్ కాపవభాగ సభ్యుని మంత్రిగా నియమించాలట

ఈ స్థానంలో ప్రస్తుతి మంత్రిగాఉన్న శ్రీ పృథ్వీ సింగు ఆజాద్‌నే ఉపేక్షించరుగనక

డాక్టర్ గోపీచంద్ భారవా వాయకత్వం క్రింద ఉంటే ఈ మంత్రివరం అన్ని వరాల వారికీ ప్రాతినిధ్యం వహించేదిగా ఉంటుందని ఇక్కడి కాంగ్రెసు వర్గాలవారి అభిప్రాయం

'ప్రభుత్వ ఆదేశాలను మెకార్థర్ పాటించలేదు

జనరల్ బ్రాడ్లీ ప్రకటన

వాషింగ్టన్ మే 21 కొరియా యుద్ధ నిర్వహణకు ప్రభుత్వం తీయరుచేసిన ప్రణాళికలతో ఏకీభవించని కారణంచేతనే జనరల్ మెకార్థర్‌ను తొలగించవలసినదని సైన్యాధిపతుల వర్గం సూచించినట్లు జనరల్ ఒమార్ బ్రాడ్లీ నేడు ప్రకటించారు

జనరల్ మెకార్థర్ బర్తరఫ్‌పై విచారణ జరుపుతున్న అమెరికా సెనేట్ సంఘాల సంయుక్త సమావేశంలో తన వాఙ్మూలమిస్తూ ఆయన ఇలా చెప్పారు - "కొరియా యుద్ధం విస్తృతమైతే మనశక్తికి మించిన యుద్ధంలో మనం చిక్కుకొనవలసి వస్తుందనీ, అనాదిగా మనం విజయం సాధించే అవకాశాలు ఉండవనీ పైశ్యాధిపతుల వరంవారి అభిప్రాయం

"కొరియా యుద్ధం విస్తృతం కాకుండా నిరోధించాలన్న ప్రభుత్వ నిర్ణయంతో మెకార్థర్ ఏకీభవించలేదని ఆయన బహిరంగ ప్రకటనలవల్ల స్పష్టమైనది అందువల్ల మా ఉత్తరువులను జనరల్ మెకార్థర్ సక్రమంగా అమలుపరచడం అసాధ్యం కాగలదు ప్రభుత్వాదేశాలకు అనుగుణంగా వ్యవహరించే పైశ్యాధిపతి ఉండవలసిన అగత్యం ఏర్పడింది

(2) విధానానికి సంబంధించిన ప్రకటనలను ప్రభుత్వం ఆమోదిస్తే కాని చెలువరించకూడదనే నిబంధనను మెకార్థర్ అతిక్రమించడం జరిగినది అంతేకాక, స్వతంత్రించి చైనా పైశ్యాధిపతులతో రాయబారాలు జరపడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన ఒక ప్రకటన చేశారు ప్రభుత్వస్థాయిలో అట్టి ప్రకటనచేసే ప్రతిపాదనను అధ్యక్షుడు ట్రూమన్ పరిశీలిస్తున్న సంగతి తెలిసినప్పటికీ ఆయన ఆదిశగా ప్రకటించారు

(3) పైశ్యాధిపతులు దేశంలోని ప్రజలు ఎన్నుకునే అధికారులక్రిందనే పని చేయాలని పైశ్యాధిపతుల వరంవారి అభిప్రాయం పైశ్యాధిపతుల వర్గంవారు ఈ సిద్ధాంతాన్నే అనుసరిస్తున్నారు మెకార్థర్ చర్యలవల్ల సివిలియన్ అధికారుల ఆధిపత్యానికి భంగం గలుగవచ్చునని మేము భయపడవలసిన అవసరంకలిగినది"

అమెరికా సూచనకు పర్షియా తిరస్కృతి

(1 వ పేజీ తరువాయి)

ఆశ్చర్యం కలిగిస్తున్నది అంతర్జాతీయ పరిస్థితి మరీ క్లిష్టంగాఉండి, ఒక మిత్రదేశం సూచన చేయవలసిన అవసరమే వస్తే ఆ సూచన పర్షియా జాతీయాశయాలకువిరుద్ధంగా ఉండకుండా ఉండవలెను అమెరికావైఖరి ఈ విధంగా మారినందుకు పర్షియా ప్రభుత్వం ఆశ్చర్యపడుతూ, తటస్థవైఖరినే అవలంబించవలసిందని అమెరికన్ ప్రజలను కోరుకుంటున్నది సూచెపరిక్రమ జాతీయకరణాలకు కూడాసూచనా జరిగిపోయిన తరవాతే అమెరికా ఇటువంటి సూచనను చేయటం మా అంతరంగిక వ్యవహారాల్లో జోక్యం కలిగించుకొనటమేనని చెప్పకతప్పదు" అని ఆ సందేశం వివరిస్తున్నది

డాడ్, తులూయీ, షహాడీ పత్రికలు అమెరికా వైఖరిని అతి తీవ్రంగా విరసించినవి

నూనెగని ప్రాంతంలో కొత్త గవర్నర్లు నియామకం

నూనెగని ప్రాంతాలయిన ఖుజీస్తాన్ (రాష్ట్రాలలో పర్షియా ప్రధాని మొసాదిక్ నేటిరాత్రి 12 మంది కొత్త గవర్నర్లను నియమిస్తూ బుధవారంనాటికి కారు పదవుల్లో చేరకపోతే శిక్షకు గురికాగలరని హెచ్చరిక చేశారు కిందటివెల ఆ ప్రాంతపు సమ్మెలలో అరెస్టు అయిన కార్మికుల వ్యవహారాలను తక్షణం పరిశీలించే నిమిత్తం కొంత మంది న్యాయాధిపతులకు 48 గంటల్లో అక్కడికి వెళ్లమనికూడా ప్రధాని ఉత్తరువు చేశారు

ఈ రెండవ ఉత్తరువు ఫలితంగా సమ్మె చేసిన కార్మికులంతా విడుదల కాగలరని అభిజ్ఞవర్గాలు చెప్తున్నారు

బ్రిటన్‌లో ఆంగ్లో ఇరానియన్ కంపెనీ కార్యాలయంలో పర్షియా ప్రభుత్వ ప్రతినిధులుగా వ్యవహరిస్తున్న కమిషనర్ ఇమామీ అతడి సహోద్యోగి ఖుర్సా ఇన్సాల్‌లను పర్షియా ప్రభుత్వం పిలిపిస్తూ ఉత్తరువు చేసినట్లు 'హైహాన్' పత్రిక ప్రకటించినది

కర్మాగారాలు స్వాధీన పరచడానికి నూనె కంపెనీ నిరాకరణ?

పర్షియాలోఉన్న తన నూనె కర్మాగారాలన్నిటినీ తనకు స్వాధీన పరచవలెనని పర్షియా ప్రభుత్వం ఆంగ్లో ఇరానియన్ కంపెనీని కోరింది ఆ

క్రిక్కిరిసిన 12 వ వారము
జనతా టాకీస్‌లో (పల్లవరం)
సంసారం
ప్రజలు కోరింపంగను
రోజూ 3 ఆటలు మ 2 సా 6, రా 10 గం

నోటీసు

ఇందుమూలమున తెలియపరచునది
మేమునగా ట్యూటికోరిన్ 31 విక్టోరియా ఎక్స్‌టెన్షన్ రోడ్డు నందలి శ్రీ స్టానిస్‌లాస్ మైనా 1951 వ సం॥ మే 23-వ తేది లగాయతు దక్షిణ యిండియాలో నిర్దిష్టమైన యే రియాలకు మా ప్రతినిధిగా లేదు కాబట్టి, మా తరపున అతనితో లావాదేవీలు జరుపు వారు తమ స్వంత భాగ్యతమీద చేసినవా రగుదురు నాథ్‌మల్ గిర్ధరిలాల్ కంపెనీవారికి ఆట్టి లావాదేవీలతో ఏమీ సంబంధము గాని బాధ్యత గాని లేదు ఈ విషయము ప్రజలు గమనింప గోరుచున్నాము
NATHMALL GIRDHARILALL
22 Bartalla Street Calcutta

కావలెను

శోభించిన ఒకఫిలిం ప్రొడ్యూసింగ్ డిస్ట్రిబ్యూటింగ్ కంపెనీకి ప్రాతినిధ్యం తనేకుడ్రాసు ఏరియాలలో డిస్ట్రిక్టు ఆఫీసర్లుగా పనిచేయుటకు సమర్థులైనవారు కావలెను ఆయా స్థానిక పరిస్థితులను బాగ తెలిసివుండవలెను కనీసం మెట్రిక్యులేట్లయినా అయి వుండాలి నెలకు రు 200/-లు జీతం, ప్రయాణం ఖర్చులు, హాల్టింగ్ అలవెన్సులు యివ్వబడును పనిచేస్తుచేసికొన్న అభ్యర్థులకు వారి స్వంత ఖర్చులమీద యింటర్వ్యూ యివ్వబడి బాగవూరులో ట్రేయినింగు యివ్వబడును అర్హతైనంగు కష్టపుడి, రు 300/ లు పెట్టుబడిపెట్టగల వారు దరఖాస్తులు పంపుకొనవలెను వివరములకు పోస్టు బాక్సు నం 75 జి సి టి బాగవూరు

కావలెను

అనంతపురము జిల్లా బోర్డు

జిల్లా బోర్డు ఉన్నతమాధ్యమిక పాఠశాలలకు క్రింద కనబరచిన స్థానములకు అర్హతలు గలవారు 5—6—51 తేదీలలోగా దరఖాస్తులు పంపవలెను గవర్నమెంటు స్కూలు చేతనము లివ్వబడును 8—6—51 తేది వరకు 12 గంటలకు దరఖాస్తుదారులు యోగ్యతాపత్రములతోసహా అధ్యక్షుల వారి యెదుట హాజరు కావలెను.

(1) ఎల్ టి యుపాధ్యాయులు
(2) సెకండరీ గ్రేడు యుపాధ్యాయులు
(3) తెలుగు పండితులు
(4) హిందీ పండితులు
(5) డ్రిల్ మాస్టర్ (ట్రేయినింగు ఇన్‌స్ట్రక్టర్లు)
(6) నేత పడంగి పనులలో శిక్షణ పొందినవారు

క్రింద కనపరిచిన వివరములను దరఖాస్తులలో కనబరచుచూ, దరఖాస్తు పత్రములను అనంతపురము జిల్లా విద్యాశాఖాధికారిగారికి పంపవలెను

(1) పేరు మరియు అడ్రెసు
(2) యోగ్యతలు
(3) వయస్సు

రిజిస్టరు అయిన చార్జి టి లు కూడా దరఖాస్తులు పంపుకొనవచ్చును

కె వి వేణుగోపాల్ రెడ్డి
17 5-51 అధ్యక్షుడు

మార్గో సోప్
ఇది ప్రత్యేకపద్ధతిలో నూనెలేని వేపమానె నుండి తయారుచేయబడినది బాగా మరుగు నేదన్ని విషక్రిములను పోగొట్టి చర్మరంధ్రము లోనికి బాగుగా పోయి చర్మమును శుభ్రపరచును మంచి సువాసన కలిగి అతి సున్నితమైన చర్మమునకుగూడ విరసాయమైనది
A CALCHEMICAL PRODUCT
ముద్రామిఅపీను 5/149 ప్రాడ్వే టి టి ముద్రామ

కుష్ఠు ★ బొల్లి
మా నూతన కేటలాగు ఉచితము
రెడ్డి అండ్ కో, (రిజిస్టర్డ్)
గోపాలపురం, (తపాలా) తణుకు
కొత్తపేట గోదావరిజిల్లా

రాష్ట్రవార్తలు

నాదళ్ళవారి పాలెం

రేపల్లె తాలూకాలోని ఈ గ్రామములో నున్న పాఠశాల పాఠశాలకు మాటూరు శ్రీ రామలు గారు రు 8 వేలు కిమ్మతుగల భూమిని ఒక భవనమును విశాలముగా నిచ్చియున్నారు భవన ప్రారంభోత్సవ సదర్భంలో ఈ 16 వ తారీఖున జూనియర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టరు కె వెంకట్రామయ్య గారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది డి సుబ్రహ్మణ్యం కె భైరవస్వామి పంతులు, కె రాఘవయ్యగార్లు పుష్పస్వీంచారు కె వెంకటస్వామిగారి వందనాలతో సభ ముగిసింది

తాడేపల్లిగూడెం

పాలం నారాయణరావుగారు ఇచ్చట రిపబ్లిక్ ప్రజాసంఘము, డెమోక్రాట్సు నాటకసంఘములను స్థాపించి ఈ సందర్భమున ఈ 15 వ డా॥ ఎస్ ఆర్ అత్తిలిగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగినది మోడు సరసింహారావుగారు సభను ప్రారంభించారు పుష్పపాకుడు ఈ సంగల ఆశయములను వివరించారు వరదా బ్రహ్మానందంగారు వందనాలు సమర్పించారు సంఘ నిర్వాహక వర్గ అధ్యక్షుడుగా దదవాల సత్యనారాయణ కార్యదర్శిగా పాలం నారాయణరావు కోశాధికారిగా మామిడి వెంకటేశ్వరరావు సభ్యులుగా డా॥ ఎస్ ఆర్ అత్తిలి డా॥ కె కేశవరావు వెలగల దానిరెడ్డి మెండు సేగనీ హారావు, డి సత్యనారాయణ వి గోపాల కృష్ణమూర్తి, కోడే అప్పారావు వదలా బ్రహ్మానందంగార్లు ఎన్నికైనారు

విజయవాడ

ఈ 16 వ తేదీ సాయంత్రం పశ్చిమ కృష్ణాజిల్లా ప్రజాపార్టీ కార్యాలయమునకు ఖుచ్చిట గవర్నరుపేట ప్రకాశము రోడ్డులో బస్సుస్టాండు వద్ద 21/ 223 నంబరుగల భవనములో అడుసుమిల్లి సూర్యనారాయణగారు (పి సి సి మాజీఅధ్యక్షుడు నందిగామతాలూకా) ప్రారంభోత్సవము జరిపిరి ఈ సదర్భములో అల్పాహారవిందేర్పాటు చేయబడినది తదనంతరము శ్రీ అడుసుమిల్లి సూర్యనారాయణగారు ప్రజాపార్టీ ఎందుకు స్థాపింపవలసి వచ్చినది వివరించారు జిల్లాపార్టీ కన్వీనరు శ్రీ యల్ పెదకోటయ్యగారి అభివందనములతో సభ ముగిసినది

గంగవరం

ఈ గ్రామప్రజలు నిర్మించుకొన్న ప్రాథమిక పాఠశాలకు వరంగల్లు జిల్లాకలెక్టరువలె యప్పన్‌గారు ఇచ్చిన బల్లలు ప్రారంభించారు మధిర తాలూకా తహశీలారు నరసింహారావుగారు ప్రారంభోపన్యాస మిచ్చారు పాఠశాల నిర్మాణసంఘాధ్యక్షుడు అమరావతి పదాశివరావుగారు నివేదిక సమర్పించారు గడియం కృష్ణారెడ్డి, పోయంరాము గోవిందం, మధిర తాలూకా సర్కిల్ ఇన్‌స్పెక్టరు శివరావుగార్లు పుష్పస్వీంచారు ఉట్కూరి రాఘవరావుగారు వందనము అర్పించారు ఆటపాటలలో గెలుపొందినవారికి బహుమానాలు బీద విద్యార్థులకు వస్త్రదానాలు జరిగినవి. ప్రొఫెసర్ కామలింగారెడ్డిగారు జాతీయోద్యమములు ప్రదర్శించారు జారికి పాఠశాలాధికారులు రు 50/-లు సమర్పించి సత్కరించారు.

గోవన్నపాలెం

ప్రభుత్వ ఆంధ్రగ్రామసేవక విద్యాలయములో త్రైమాసిక శిక్షణ పొందిన 5 వ బ్యాచు విద్యార్థుల పిడ్కోఅభ్యాసము ఈ 11 వ కె శాస్త్రి నారాయణరావు (ఎం ఎల్ సి) గారి అధ్యక్షతను జరిగింది గ్రామాభ్యుదయశాఖాధికారి తంగిరాల వీరరాఘవరావుగారు అధ్యక్షులు సభికులకు పరిచయం చేశారు ప్రముఖులు పంపిన సందేశములను విద్యాలయప్రధానాచార్యుడు ఉప్పులూరి రామశాస్త్రిగారు చదివి శిక్షణనను గూర్చి వివరించారు ప్రాథమిక విద్యాశాఖ పూర్వాధికారి లింగం రాజగోపాలరావుగారు స్నాతకోపన్యాసమిచ్చారు కంఠంపాటి లక్ష్మీనరసింహం పోమయాజులు, గారపాటి వెంకటదేవి, ఉప్పులూరి పట్టాభిరామయ్య రామజోగిశర్మగార్లు నిర్మాణ కార్యక్రమాదులను గూర్చి పుష్పస్వీంచారు

దాసరాము

స్థానిక ప్రజాపార్టీ యూజమాన్యము క్రింద వారి పత్రికువద్ద యీ 18 వ తే సాయంత్రం కొవ్విడి లింగరాజు (ఎం ఎల్ ఎ) గారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది ప్రకాశంపంతులుగారు, నీరుకొండా వెంకటరామారావు, ఆకుల బులిక్యామి ప్రజాపార్టీని రెండుకు యేర్పాటుచేయ వలసి వచ్చింది వివరించారు

ముద్రగడ వెంకటస్వామినాయుడుగారు ప్రజాపార్టీ నిధికి రు 500/- వసూలు చేసి ప్రకాశంపంతులుగారికి సమర్పించారు

ప్రొద్దుటూరు

ఈ 17 వ గజల కృష్ణమూర్తిగారు తమ కుమార్తె వివాహ సందర్భములో వారియింట విద్వత్సభ జరిపారు ఎం ఎల్ సి ఆర్ సూర్యనారాయణగారు తమసభకు అధ్యక్షత వహించారు పి వెన్నారెడ్డి రాజశేఖరశాస్త్రావధాని, గడియారం శేషయ్యశాస్త్రి, సి వి సుబ్బన్నగార్లు విద్వత్సభలో పాల్గొన్నారు గృహస్థధర్మాలను గూర్చి వి శేషమునిగారు పుష్పస్వీంచారు కలిఎన్కారావు పంతరం ఎ వై నీలగారి వందన సమర్పణ జరిగింది

పెనుకొండ

శ్రీ సీతారామశాస్త్రి సంకీర్తన సంఘము గుంటూరుయొక్క ప్రచారకళాశాఖ సభ్యులు యీ ప్రాంతమునకు వచ్చిన సందర్భమున నిన్నటిదినము శ్రీ రామస్వామి ఆలయమున గొప్ప సభ జరిగింది సభలో ప్రచారకళాశాఖ సభ్యులు మానవజన్మము - మోక్షమార్గము" అను విషయమై యుపన్యాసము లొసంగిరి తిరుపతి శ్రీభక్తపోతిశామాత్యుని జీవితము హరికథాకాలక్షేపము జరిగినది స్థానిక ఆనందాశ్రమ అధ్యక్షులు శ్రీ జి జానకిరామశర్మగారి వందన సమర్పణములతో సభ జయప్రదముగ ముగిసెను

జగ్గయ్యపేట

ఈ గ్రామంలో ఈశ్వరమ్మ స్తంభగ వద యీ నెల 8 వ తేదీనుండి శ్రీ విశాల్ పొకు లూరు వీరబ్రహ్మేంద్ర స్వాములవారి నవరాత్రులు జరుపబడినవి ప్రతినిత్యము అలంకరణ విగ్రహ ప్రదర్శనములు పూజలేగింపులు హరికథలు భజనలు విశ్వబ్రాహ్మణ భక్తబృందమువారి ఆధ్వర్యమున జరుపబడినవి

విశాఖజిల్లా ప్రజాపార్టీ సమావేశం

అనకాపల్లి, మే 21: విశాఖజిల్లా ప్రజాపార్టీ ఎమర్జెంసీ సమావేశం ఇక్కడ నిన్న ఓమ్మారెడ్డి సూర్యనారాయణగారి అధ్యక్షతను జరిగినది తెన్నేటి విశ్వనాథంగారు సభను ప్రారంభించారు అనకాపల్లి తాలూకాకు ప్రజాపార్టీ సరూపకేళ కర్తగా జి పెదిరాజుగారిని, పట్టణానికి బసెటి అప్పారావు ఎం మల్లికార్జునాయుడు, వి సూర్యనారాయణ గార్లను నియమించారు సర్వసిద్ధితాలూకాకు పప్పల సూర్యనారాయణ, వీరవల్లికి ఎం వి సింహాచలం పాలకుర్తి శ్రీరామమూర్తిగార్లు నర్సిపట్నం తాలూకాకు వీరవల్లి సింహాచలం నాయుడు యక్కల రామలింగయ్యపెట్టి పట్టణానికి వి కోటేశ్వరరావు గార్లు, శృంగవరపుకోట తాలూకాకు కనిగిరి పైడికల్లి, చేటూరి వెంకటరమణగార్లు, విశాఖపట్టణానికి ఈటిపీతయ్యనాయుడు, భీమునిపటణానికి, ఎం గురుమూర్తి రెడ్డిగార్లుసమావేశకర్తలుగానియుక్తులైనారు పాయంకాలం జరిగిన బహిరంగసభలో, అధ్యక్షతవహించినకోమ్మారెడ్డిసూర్యనారాయణ, తెన్నేటి విశ్వనాథం పరకురామనాయుడు, గొర్లె సూర్యనారాయణ ఉప్పగడ్డ రంగబాబుగార్లు తమ కాంగ్రెసునుండి వైదొలగుటకుగల కారణాలను ప్రజాపార్టీ ఆశయాదులను వివరించారు సభికులు వేసిన కొన్ని ప్రశ్నలకు కోమ్మారెడ్డి సూర్యనారాయణ, గౌతులచ్చన్నగార్లు సమాధానం ఇచ్చారు ప్రస్తుత ఆహారవిధానాన్ని విరళిస్తూ, ఆహార పదార్థములు పంపిణీవిషయంలో తూ గోదావరి విశాఖ శ్రీకాకుళం జిల్లాలను ఒక్క ప్రాంతముగానే పరిగణించుమనిప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మాన చేశారు సత్యాగ్రహము చేస్తున్న చేనేత వారిని బలపరుస్తూ యీసత్యాగ్రహుల పట్ల ప్రభుత్వము ప్రకటిస్తున్న వైఖరి నిరశిస్తూ మరొక తీర్మానం చేశారు

శ్రీకాకుళంజిల్లా ప్రజాపార్టీ కార్యవర్గ సమావేశం

ఇచ్ఛాపురం మే 16 నిన్న బారువలో గౌతులచ్చన్నగారి అధ్యక్షతను శ్రీకాకుళం జిల్లా ప్రజాపార్టీ కార్యవర్గసమావేశ ప్రథమ సమావేశం జరిగింది జూలై నెలలోగా 50 వేల మంది సభ్యులను చేర్చుకొనుటకు లు 20 వేల నిధిని సేకరించుటకు తీర్మానించుకున్నారు ప్రతి తాలూకాలోనూ జిల్లమిచ్చి ఒక్కొక్క అర్హతైనదను నియమించవలెనని యీంచుకొన్నారు గౌతు లచ్చన్న, పరకు రామనాయుడుగార్లను ఒక ఉపసంఘముగా ఎన్నుకొని, వారిని సేవాదళశిక్షణ శిబిరములు స్థాపనకు కృషిచేయమని కోరారు కార్యవరపత్యులుగా సాకిలీసుకులులు కె మురికృష్ణచౌదరి, బి ఎం రెడ్డి, బల్లిప అప్పలస్వామి జి ఎల్ నాయుడు, అట్టాడ కృష్ణమూర్తి, చెండి అప్పారావుగార్లను చేర్చుకొన్నారు కిసాన్ కార్మిక, విద్యార్థి, కొండజాతుల హరిజనసంఘముల స్థానికసంగాము వేరు వేరుఉపసంఘములను యేర్పాటు చేశారు

గుంటూరు పట్టణ ప్రజాపార్టీ

గుంటూరు, మే 19 ఈ పట్టణ ప్రజాపార్టీ కార్యకర్తలు షుమారు 100 మంది నిన్న సాయంత్రం పడింపల్లి నరసింహారావు గారి అధ్యక్షతన హారియింట్లో సమావేశమైనారు పడింపలి నరసింహారావు కంపా పున్నయ్య, కట్టా నరసింహారావుగారలు ప్రజాపార్టీ ఆశయాలనుగురించి మాట్లాడారు యస్ కాలశాస్త్రయ్యగారు కన్వీనరుగానూ 16 మంది సభ్యులతో ఆర్గనైజింగు కమిటీ ఏర్పాటు చేయబడెను (స్వ వి)

నెల్లూరు కాంగ్రెస్‌నుండి 300 మంది రాజీనామా

నెల్లూరు, మే 19 ఈజిల్లా తాలూకా, పట్టణ కాంగ్రెస్ సంఘాలనుండి యిప్పటి వరకూ షుమారు 300 మంది రాజీనామా యిచ్చినట్లు తెలుస్తున్నది వారిలోముఖ్యులు బత్తెన రామకృష్ణారెడ్డి, (ఎ ఐ సి సి వర్కింగ్ కమిటీ మాజీసభ్యులు) పొట్లపల్లి సురప్పనాయుడు (ఎ ఐ సి సి సభ్యుడు) గండవరపు మానుమూర్తి సుక్కేటి వీరసుబ్రహ్మణ్యం, శ్రీమతి వక్కా రంగనాయకమ్మ, టి యస్ పీటర్స్ అరవభూమి రామచంద్రారెడ్డి, సుర్రం వెంకయ్య గంగిశెట్టి వెంకటరత్నం తేసరి వెంకటరమయ్య, గాదిరాజు కోళయ్య ముసునూరు సుందరరామిరెడ్డి, దొడ్లరి మచంద్రారెడ్డి, సున్నా రమణయ్య దొడ్లపాటి సుబ్రహ్మణ్యం, భాగవతుల దశరథ రామయ్యగారలు (స్వ వి)

పాట్నాలో కాంగ్రెస్ నిరసనదారుల సభ

ఈవారంలో ఆహ్వానాలు

న్యూఢిల్లీ మే 21 పాట్నాలో జరిగే మహాసభ సందర్భంలో మాజీ కాంగ్రెసు ప్రజాస్వామ్యవాదు సభ్యులకు తదితరులకు ఈవారాంతంలో ఆహ్వానాలు పంపడం జరగుతుందని తెలుస్తున్నది

మహాసభలో ప్రతిపాదించబడే నూతన కార్యక్రమ ముసాయిదా మేనెల ఆఖరులోగా తయారు కావచ్చును

ఈసందర్భంలో ఆచార్యకృపాలానీ ఇతర నేతలు పదవులతోను అనుయాయులతోను వర్గాలు జరిపారు

కొత్తగా స్థాపించనున్న రాజకీయ పక్షానికి "పీపుల్స్ కాంగ్రెసు" అనే పేరు పెట్టవచ్చును కాంగ్రెసునుండి వైదొలగినవారికి రాజకీయరంగంలో ఇంతవరకు కృషిచేయని వారికి దానిలో ప్రవేశం ఉంటుంది

పాట్నా మహాసభలో దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన దాదాపు 1 000 మంది మాజీ కాంగ్రెసు వాదులు పాల్గొనవచ్చునని తెలుస్తున్నది మహాసభ 2 రోజులపాటు జరుగుతుంది

3 వీశల బరువుగల వడగండ్లు

పెదకొలుములపల్లె మే 17 నేటిసాయంకాలం కురిసినవానితోపాటు ఖోకతాలూకాలోని మావూరి వెలుపలన బలుపాలపల్లె అడవిలోను పెద్ద పెద వడగండ్లు పడినవి మా గ్రామములో పడ్డ వడగండ్లు 8, 10 తులములకు మించియుండవు కానీ, మావూరి వెలుపల పడినవి అడవిలో పడినవి మాత్రము 10 14 శేర్ల తూకముండగలవు వాన వెలియగానే వందలాది జనులు వూరి వెలుపలకు పోయి ఈపెద్ద వడగండ్లను చూచి ఆశ్చర్యపడారు ఇవి కరగు టకు 8, 9 గంటలు పట్టింది (ఒ వి)

విజయనగరం మునిసిపల్ కమీషనర్ బదిలీ

విజయనగరం, మే 20 ప్రస్తుతం యీపురపాలకసంఘ కమీషనర్‌గా పనిచేస్తున్న పి అప్పిరెడ్డిగారిని కర్నూలు పురపాలకసంఘ కమీషనర్ గా బదిలీచేస్తూ ఉత్తర్వులు జారీయైనట్లు తెలియవచ్చింది గుంటూరు పురపాలక కమీషనరుగా పనిచేస్తున్న ఎ వి రవీంద్రనాథ్‌గార్లు శ్రీ అప్పిరెడ్డిగారిపానే యివటికి రానున్నారట (స్వ వి)

'ఇంటింటి విజ్ఞానమాల'

ప్రపంచ వాఙ్మయంలోని ముఖ్య రచనలను తెలుగులోనికి అనువదించి తెలుగు చదువగలిగినవారికి హూడా ప్రపంచ విజ్ఞానాన్ని అందచేయాలనే పురోదృష్టితో 'ఇంటింటి విజ్ఞానమాల సంస్థ రిజిస్టరైంది మోటూరి సత్యనారాయణగారుఅధ్యక్షుడుగానను, శాపి ధర్మారావుగారు ఉపాధ్యక్షుడుగాను పి బ్రహ్మయ్యగారు కోశాధికారిగానను పంచిరి మల్లికార్జునరావుగారు కార్యదర్శిగాను, వార్ల వెంకటేశ్వరరావు కొడవటిగంటి కుటుంబరావు దరిశి వెంకయ్య దరిశి సుభద్రమ్మ విద్వాన్ విశ్వం డా॥ బి ఎస్ శర్మగార్లు సభ్యులుగాను గల ఒక కార్యవర్గం ఏర్పడింది విరి 19 వ బ్రహ్మయ్యగారి కార్యాలయంలో సమావేశమైనారు ఏటేటా 10 పుస్తకాల చొప్పున ప్రచురించ నిశ్చయించారు జూలై ఆఖరుకు 'అన్నా కెర్నీ వా' 'టాంపైకా' 'రానున్న సంక్షోభం' అనే మూడు పుస్తకాలను వెలవరించ నున్నారు పోషకులను శాశ్వత సభ్యులను వెంటనే చేర్పించుకో నిశ్చయించారు

దొంగతనంగా సారా కాచినందుకు 8 నెలల శిక్ష

గుడివాడ, మే 18 ఈ పట్టణ వాస్తవ్యుడు మురీదు నారాయణరావు 1 వ వార్డులో తన మేడమీద 14 5 51 వ దొంగసారాయి కాస్తూవుండగా స్థానిక ప్రొహిబిషన్ పబ్ ఇన్‌స్పెక్టరు వై వెంకటస్వామిగారు పోలీసుల సహాయంతో ఆ యింటిమీదకి దాడిచేసి, 33 డ్రాయుల దొంగసారాయిని, కాచే సామగ్రిని స్వాధీనం చేసుకొని ముద్దాయిని (మురీదు నారాయణరావును) కోర్టులో హాజరుపెట్టిరి స్థానిక స్టేషనరీ పబ్ మేజిస్ట్రీటు కె వెంకటరావుగారు పదరు ముద్దాయికి 8 నెలల కఠిన శిక్ష క్రింద మొత్తం 8 నెలలు కఠినశిక్ష విధించిరి 14 డ్రాయుల దొంగసారాయి తమస్వాధీనంలో ఉంచుకున్నందుకు యీ మాజిస్ట్రీటుగారు, పర్సా లక్ష్మయ్యకు 4 మాసముల కఠినశిక్ష విధించిరి (స్వ వి)

వ గోదావరిజిల్లా ఇనుము, ఉక్కు పరిశ్రమదారుల సంఘం

భీమవరం, మే 19 పశ్చిమగోదావరిజిల్లా ఇనుము ఉక్కు పరిశ్రమదారులు నిన్నటి రోజున స్థానిక స్వామిజీ టాకీసులో గవర్నర్ శ్రీమన్నారాయణగారి అధ్యక్షతన సమావేశమై తమ సంఘమును యేర్పాటు చేసుకున్నారు పదరు సంఘమునకు గవర్నర్ శ్రీమన్నారాయణ గారిని అధ్యక్షులుగా శ్రీ వి కె సూర్యప్రకాశారావుగారిని కార్యదర్శిగను, కె కృష్ణంరాజు జొన్నాడ మాణిక్యం, పలిశెట్టి అప్పారావు, జెక్కలంకి, పూర్యారావు కోటపల్లి వెంకటస్వామి గార్లను సభ్యులుగాను ఎన్నుకొనిరి ఇనుము, ఉక్కు పరిశ్రమదారు అందరిని ఆహ్వానించి తమ సంఘాన్ని పటిష్టం చేయుటకు వచ్చేనెల సర్వసభ్యత్వము వేశం యేర్పాటు చేయుటకు తీర్మానించిరి (స్వ వి)

అనకాపల్లిలో ఇనుపపర్తకునిఅరెస్టు

అనకాపల్లి మే 18 ఇచ్చట ఒక యినుపపర్తకుని వద్ద రు 70 000/- విలువగల ఇనుపపూచెలు, రేకులు దొరికినందున పి ఐ డి పోలీసువారు కొట్టుకు సీలువేసి, సదరు వర్తకుని యజమానిని తీసుకొనిపోయి రిమాండు నందుంచినట్లు తెలియుచున్నది స్వ వి

హిందీపరీక్షలకు దరఖాస్తులు

విజయవాడ, మే 19 1951 ఆగస్టులో జరుగు ప్రాథమిక, మధ్యమ రాష్ట్రభాష హిందీ పరీక్షలకు అసాంయా కేంద్రములకుగాను దరఖాస్తుఫారములు మే నెలాఖరులోగా సంఘకార్యాలయమునకు చేరు వట్లుగా శ్రీ కార్యదర్శి (ఆంధ్ర రాష్ట్ర హిందీ ప్రచార సంఘం విజయవాడ 2) చిరునామాకు పంపవలయునని అర్హులైన చేరు దరఖాస్తు ఫారములు స్వీకరింపబడునని ఆంధ్ర రాష్ట్ర హిందీ ప్రచారసంఘ పరీక్షా వ్యవహారాలకు చిత్తూరు లక్ష్మీనారాయణశర్మగారు తెలుపుచున్నారు

అర్హులు దరఖాస్తుఫారములు సంఘకార్యాలయమునుండి తెప్పించుకొనవచ్చును

గౌ సీతారామరెడ్డిగారు

ఉదయమండలం మే 21 అంతర్జాతీయ కార్మికసభ వార్షికసమావేశానికి భారతీయ రాయబారవర్గంనాయకుడుగా గౌ॥ శ్రీ పోసీతారాముడెడ్డిగార (మదరాసు కార్మికశాఖ మంత్రి) యీ నెలాఖరున వెడతారు

ఎభాన తిరం వీరు పడమట జర్మనీ లండనువల్లి ఇండియాకు తిరిగి వత్తురు జర్మనీలో వీరు, చన్నరాష్ట్రంలో లిగ్నటుగినుల పరిశ్రమనూర్చి చర్చింతురు

ఆంధ్రరాష్ట్ర బాయిలర్ బ్రాహ్మణ సంఘ కార్యవర్గ సమావేశం జూలై 8 వ తేదీ శ్రీ వీరెల్లి కోట్లింగంగారి అధ్యక్షతన తెనాలిలో శ్రీ సుబ్బగోటి రామస్వామిగారి భవనమునందు జరుగును

కొన్ని రాజీనామాలకు ఆంధ్ర ప్రదేశ కాంగ్రెస్ ఆమోదం

కార్యవర్గ సమావేశ నిర్ణయాలు

నియమావళి రచనకు ఉపసంఘ నియామకం

విజయవాడ, మే21 ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం ఈ వేళ ఇక్కడ నీలం సంజీవరెడ్డిగారి అధ్యక్షతను సమావేశమైంది ప్రదేశ్ కాంగ్రెస్‌సంఘ సభ్యత్వాలను వదులుకొంటూ, 39 మంది పంపిన రాజీనామాలలో, 28 మంది రాజీనామాలను కార్యవర్గం ఆమోదించింది రంగా ప్రభాకరంగారల రాజీనామాలను ఆమోదించలేదు

లుకలాపు లక్ష్మణదాసు, చీకిటి పరశురామ నాయుడు రంగబాబు, కోటగిరి సీతారామస్వామి, యం యం రత్నం, తుటి నాగయ్య అంగజాల వేంకటేశం, డా॥ నాగేశ్వరరావు, దుగిరాల బలరామకృష్ణయ్య కోటిరెడ్డి రొక్కల రామయ్య గారల రాజీనామాలు యింకా ఆమోదింప బడలేదు

ప్రదేశ్ కాంగ్రెసు సంఘ సభ్యుల రాజీనామాలను మాత్రమే కార్యవర్గం పరిశీలించింది ప్రజాపార్టీలో చేరుతూ కాంగ్రెసు నుండి వైదొలగినవారి రాజీనామాల విషయం జిల్లా కాంగ్రెసు సంఘాలకు వదలి వేయడమైంది

శ్రీకాకుళం జిల్లా కాంగ్రెస్ వ్యవహారాలకు సంబంధించి, ఉపాధ్యక్షుడు గొట్టిపాటి బ్రహ్మయ్యగారు సమర్పించిన నివేదికను ఆమోదిస్తూ, పదరుజిల్లా కాంగ్రెస్ సంఘ వ్యవహారాలను నిర్వహించుటకు మార్కండేయ శర్మగారికి కార్యవర్గం అధికారమిచ్చింది

గుంటూరు పట్టణ కాంగ్రెస్ ఎన్నికలను కార్యవర్గం ఆమోదించింది

కాంగ్రెస్ సేవాదళ గత వ్యవహారాలను దర్యాప్తుజరిపి, పునర్నిర్మాణమునకు తగు సూచనలతో యీనెల 31వ తేదీలోగా నివేదిక సమర్పించుటకు, వెంగళ్రాయ నాయుడు, దయానందరాజు, వెంకట్రావు గారలను నియోగించింది

అఖిల భారత కాంగ్రెస్ సంఘ నియమావళి ఫక్కీలో, ప్రదేశ్ కాంగ్రెస్ నియమావళిని తిరిగి రచించవానికి అయ్యదేవర కాళేశ్వరరావు, గొట్టిపాటి బ్రహ్మయ్య కల్లూరి సుబ్బారావు గారలతో ఒక ఉపసంఘాన్ని నియమించింది కల్లూరి సుబ్బారావు, యం కె తిరుపతిరాజు వి రామిరెడ్డి గుంటూరు నరసింహారావు గారలతో ప్రచార సంఘాన్ని యేర్పాటుచేస్తూ ఆ సంఘానికి పట్టాభి ఇన్ రంగయ్యగారిని కార్యదర్శిగా నియమించింది ప్రచారం నిమిత్తం 15 వేల రూ లను కేటాయిస్తూ, ముద్రణలో ప్రధాన కార్యాలయంపెట్టి, ఒక వారపత్రికను వెలువరించుటకు నిశ్చయించింది ప్రచార సంఘ కార్యదర్శి జీతం నెలకి 800/-లు

జూన్ నెలాఖరులోగా జిల్లా కాంగ్రెసు సంఘాలకు ఎన్నికలు జరించవానికి అధ్యక్షుడు సంజీవరెడ్డిగారే ఎన్నికోర్టోగులను నియమించవానికి కార్యవర్గం నిర్ణయించింది బ్యాంకులలో ప్రదేశ్ కాంగ్రెసు ఖాతాలను నిర్వహించుటకు అధ్యక్ష కార్యదర్శులకు అధికార మిచ్చారు

ప్రదేశ్ రాజకీయ సమావేశాన్ని ఆగస్టులో గుంటూరు జిల్లాలో జరపుటకు కార్యవర్గం నిశ్చయించింది

గత జూలు నెలలో, ప్రదేశ్ కాంగ్రెసు సంఘ జమాఖర్చులను పరిశీలించేందుకు ఒక ఆడిటరును నియమించుటకు, అధ్యక్షునకు కార్యవర్గం అధికార మిచ్చింది

విశాఖపట్టణం పురపాలక సంఘ కాంగ్రెసు పార్టీ నాయకుడుగా సి ఖాజాబీరావుగారి ఎన్నికను కార్యవర్గం ధృవపరచింది

తెన్నేటి విశ్వనాథంగారు రాజీనామా ఇచ్చినందున యీ ఎన్నిక జరుగవలసి వచ్చింది విశ్వనాథంగారి రాజీనామా వల్ల మద్రాసు నగర ఎథలో యేర్పడిన ఖాళీని భర్తీచేయుటకు జరిగే ఉపఎన్నికకు, కాంగ్రెసు అభ్యర్థిని నిలబెట్టడానికి కార్యవర్గం నిశ్చయించింది

ఈవేళ జరిగిన కార్యవర్గ సమావేశము వకు, గొట్టిపాటి బ్రహ్మయ్య మరుమర్తి వీరభద్రస్వామి అల్లూరి సత్యనారాయణరాజు, కొండి మార్కన్న, వెంగళ్రాయ నాయుడు, కాకాని వెంకటరత్నం, కొట్టిపర రమణయ్య నాయుడు గుంటూరు నరసింహారావు గంధం నారాయణప్ప, మూల్పూరు రంగయ్య గడెల చంద్రయ్య నాయుడు మాధవ వర్మ చెంచు సుబ్బారెడ్డి, రామిరెడ్డిగారలు హాజరైనారు ప్రత్యేకాహ్వానంపై మార్కయ్య, తిరుపతిరాజు, పల్ల రాజు, కాళేశ్వరరావు కల్లూరు సుబ్బారావు, అలపాటి వెంకట్రామయ్య కుమ్మెలపల్లి సత్యనారాయణమూర్తి మూగంటి అంకిరెడ్డిగారలు వచ్చారు

నియమావళి సవరణ ఉపసంఘము, సేవాదళ వ్యవహార విచారణ సంఘము, ఈ 29 వ విజయవాడలో సమావేశమగును

పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు వారు అప్పై క్రమశిక్షణ చర్యల నురించిన నివేదికను యీ సారి సమావేశానికి వాయిదా పడింది (స్వ వి)

సమితి ఆంక్షను బర్మా పాటించకపోవచ్చు

రంగూన్, మే 21 కమ్యూనిస్టు చైనాకు కీలక వస్తుసామగ్రి పంపకూడదనే ఐక్యరాజ్య సమితి ఆంక్షను బర్మా ప్రభుత్వం పాటించదలచలేదని విశ్వసనీయంగా ఈవేళ తెలియవచ్చింది బర్మానుంచి చైనాకు మామూలుగా రబ్బరు, పెట్రోలియము పోల్చాగ్రిము మొదలైన కొన్ని వస్తువులు రహస్యంగా అవుతూ ఉంటాయి.

ఢిల్లీ పరిసరగ్రామాలపై మిడతలదాడి

చెరుకుపంటకు విశేషమైన నష్టం సంభవించినదట

న్యూఢిల్లీ మే 21 నేటి ఉదయం 10 గంటల ప్రాంతంలో బ్రహ్మాండమైన మిడతల దండు ఢిల్లీమీదుగా ఎగిరి వెళ్లినది అని పూసా, మరియాబూ, పాలమ్ పటేల్ పూరు గ్రామాలలో దిగినట్లు తెలుస్తున్నది

ఆ గ్రామాలలోని కూరగాయలకు, ఇటీవల వేసిన చెరకు తోటలకు విశేషమైన నష్టం సంభవించినదని ఢిల్లీ జిల్లా అధికారులలో ఒకరు ప్రకటించారు

మిడతలదండు రాత్రులు ప్రయాణాలు చేయడానికి ఇప్పటి వాతావరణ పరిస్థితి అనుకూలంగా ఉన్నదనికూడా ఆయన చెప్పారు

మిడతలను నాశనం చేయడానికి తగిన చర్యలు జరిపే నిమిత్తం జిల్లా వ

కాల్గేట్
టూత్ పౌడరు



దీనితో దంతములు మెరియును మిక్కిలి పరిశుభ్రముగా ఉండును

PLATO

"ప్లాటో" శ్రేష్ఠముగా తయారు చేయబడిన కలము ఇది అన్ని వాతావరణములందు వ్రాయగలదు దృఢమైనది తేలికైనది

"ప్లాటో" కలాలు కారవు విరిగిపోవు మెత్తగా వ్రాయును ఇరిడియం మెటల్ ప్లాస్టిక్ పాళీలతో అందమైన రంగులలో దొరుకును

ప్లాటో - ప్లెయిన్
ప్లాటో-టార్పిడో
ప్లాటో-మెటల్ కవర్
ప్లాటో-బాల్ క్లిప్

తయారుచేయువారు

మహాటిర్ పెన్ అండ్ ప్లాస్టిక్ ఇండస్ట్రీస్

వివరములకు:

BEST FOUNTAIN PEN DEPOT
Anand Bhuvan,
Pr cess Street,
BOMBAY 2.

క్రీడారంగం

నేషనల్ హాకీ ఛాంపియన్ షిప్

మద్రాసు, మే 22 గత సాయంకాలం ఛేపాక్‌లో జరిగిన నేషనల్ హాకీ ఛాంపియన్ షిప్ ఆటలో మైసూరు జట్టు ఒక్క గోలు గోలో ఇండియన్ రైల్వేల జట్టును ఓడించారు

రైల్వేలజట్టు పరిగా ఆడలేక పోవడమే వారి ఓటమికి కారణం కాని, మైసూరు జట్టు వారి ప్రతిభ కాదు రైల్వేలజట్టు రైట్ అవుట్ జోన్స్ మహోవేగంతో ఎదిరి పక్షం వారిని అవలీలగా తప్పించుకుంటూ మైసూరు గోలు పై దాడి చేశారు కాని, ఇతర ఫార్వర్డ్సు ముఖ్యంగా లెఫ్ట్ అవుట్ చంపత్ లాల్ సరిగా అందుకొన లేకపోయిన కారణంచేత ప్రయోజనం లేకపోయినది ముఖ్యంగా కిషన్ లాల్ ఆట చాలా ఆకాళంగం కలిగించినది

రైల్వేల గోల్ కీపరు కర్పాల్ ఒక వర్యాయం నామింగో కొట్టిన బంతినిఆపుచేసి, గోలు కాకుండా కాపాడాడు ఆట అంతటికీ రక్తి కట్టిన సంఘటన ఇదొక్కటే

మైసూరు తరపున పిట్టర్లాండు గోలు చేశాడు

భోపాల్-సర్వీసెస్ జట్టుల ఆట

మద్రాసు, మే 22 నేషనల్ హాకీ ఛాంపియన్ షిప్ క్వార్టర్ ఫైనలులో నేటి సాయంకాలం భోపాల్, సర్వీసెస్ జట్టులకు ఆట జరుగుతుంది

తూర్పు పంజాబుతో పోటీచేసి విరిగిపోయిన మద్రాసు జట్టులోని కార్, శివప్రకాశం, రిక్టర్‌లను ఈవారంలో పరీక్షారం జరిగే ఆటలలో పాల్గొనవలసినదని ఆహ్వానించారు

నేషనల్ వుమన్స్ హాకీ

నాగపూర్, మే 21 నేషనల్ వుమన్స్ హాకీ ఛాంపియన్ షిప్ పోటీలలో పాల్గొనడానికి ఇండియా నిళ్ళయించిన" దంటూ ఈరోజున పత్రికలలో ప్రచురింపబడిన వార్త నిజంకాదని ఇండియా లాన్ టెన్నిస్ సంఘ గౌరవ కార్యదర్శి టి ఎస్ తళ్ళూ ప్రకటించారు

ఈవిషయ లో ఇంకా యెట్టి నిర్ణయం జరుగలేదనీ లాన్ టెన్నిస్ సంఘం మరుసటి సమావేశంలో నిర్ణయం తీసుకొనడం జరుగుతుందనీ ఆయన వెల్లడిచేశారు

ఆహార ధాన్యముల స్వాధీనపు వుత్తర్వు

మదరాసు మే 21 ఆహార ధాన్యముల స్వాధీనపు వుత్తర్వును బళ్లారిజిల్లా పొందూరు సబ్ తాలూకాకు వర్తింపచేశారు గెజెటులో ప్రకటించినప్పటినుండి ఈ వుత్తర్వు అక్కడ అమలులోనికి వస్తుంది

సర్ ప్రతాప్‌సింగు పాలనాధికారం రద్దు

బరోడా మాజీ మహారాజు విజ్ఞప్తిని తిరస్కరిస్తూ అధ్యక్షుని ఉత్తరువు

న్యూఢిల్లీ మే 21 సర్ ప్రతాపసింగు గయికొవార్ గారి బరోడా సంస్థాన పాలనాధికారమును రద్దుచేసిన భారతప్రభుత్వచర్య సహేతుకమైనదనీ భారత రిపబ్లిక్ అధ్యక్షుడు అభిప్రాయపడుతున్నట్లుగా కేంద్ర ప్రభుత్వమువారు ప్రతాపసింగ్ గారికి తెలియచేశారు

భారత రిపబ్లిక్ అధ్యక్షుని ఈనిర్ణయాన్ని ప్రస్తుతం బొంబాయిలో నున్న బరోడా మాజీ మహారాజాకు నేడు అంద చేశారు సంస్థానశాఖ కార్యదర్శి ఎస్ ఎం బచ్ గారి వద్ద ఇట్టిజాబును తీసుకొన్న ఆశాఖ ఉద్యోగి ఒకరు నేడు బొంబాయికి వెళ్ళారు

సంస్థానశాఖవారు ప్రకటించిన ఒకవార్తలో దిగువ విధముగా నున్నది:

బరోడామాజీ మహారాజు సర్ ప్రతాప్ సింగ్ గారు భారత ప్రధాని, సంస్థాన శాఖా మంత్రి అధ్యక్షులకు పంపినలేఖలు, వారితో ముఖాముఖి చెప్పుకొన్న అంశాలను అధ్యక్షుడు జాగ్రత్తగా పరిశీలించి వున్నారు మాజీ మహారాజాగారు తమపట్ల సౌజన్యభావి చూపమని తమకు మరొక అవకాశము కల్పించమనీ అర్థించారు కానీ, తమపైనున్న ఆరోపణల విషయంలో విచారణలుజరుపుటకు కానీ యింకా ఎక్కువ వివరాలు తెలియచెప్పటానికి కానీ ఒప్పుకొని యుండలేదు ఈ యదార పరిస్థితులదృష్ట్యా బరోడా మహారాజా పదవిని డి సర్ ప్రతాప సింగ్ గారిని తొలగించుట సహేతుకమైనదనే అధ్యక్షుడు భావించుచున్నారు అందువలననే ఏప్రిల్ 12 న వెలువడిన ఉత్తరువును పునర్విమర్శించుటకు కూడా అధ్యక్షుడు యిష్టపడటంలేదు ప్రతాప్‌సింగ్ గారు తమప్రస్తుత పరిస్థితికి అనుకూలంగా తమ ఉచిత వేతనాలు వునికి, బిరుదులు, ప్రత్యేక అవకాశాల విషయంలో చేసుకోగల అభ్యర్థనలను భారత ప్రభుత్వం సానుభూతితో పరిశీలించ గలరు

మహారాణి శాంతిదేవిగారు మాత్రము తమ బిరుదులు ప్రత్యేక హోదాలను అట్టే యుంచుకొనుటకు భారత అధ్యక్షుడు ఇది వరకే అనుమతించి యున్నారు

కార్మిక జన ఆరోగ్య భీమా చట్టం

అమలు వాయిదాకు కారణాలు

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

ఢిల్లీ మే 18 1948 సం॥ కార్మిక జన భీమాచట్ట మొకటికలదు దానికొక ఎకరణ చటము, ఇండియా పార్లమెంటులో ప్రతిపాదింప బడియున్నది కార్మికులు అస్వస్థులైనప్పుడు కర్మాగారంలో పని చియుచున్నప్పుడు వారికి అపాయములు కలిగినప్పుడును, ఆడపనివాండ్లు గర్భవతులైనప్పుడును యీ భీమా మొత్తలోనుంచి వారికి సహాయారంగా ద్రవ్యం యివ్వబడును ఇది మంచి భీమా పద్ధతియేగాని అమలు పరచుటకు ఎదురైన తిరణం గాలేదు అమలు పరచుటకు అనేకచిక్కులు కలవు ప్రస్తుతము ఈ పథకం ఢిల్లీలోను కాన్పూరులోను అమలు పరిచెదరట కార్మికుల భీమా నిమిత్తమై ప్యాకరీల యజమానులు మొత్తములను చెల్లించవలెనే యెడల ఆసాములకు ఖర్చు ఎక్కువగును అందువల్ల ఫ్యాక్టరీలలోని యారగు పరకులు కిమ్మతుము హెచ్చించవలసి వచ్చును కాని ఆదే పరకులు యితర ప్రాంతాలలోని ఫ్యాక్టరీలవారు తక్కువ ఖరీదుకు సప్లయిచేయగలరు. అందువల్ల యీ కార్మిక భీమా పద్ధతి ఢిల్లీలోను కాన్పూరులోను మాత్రమే గవర్నమెంటు పరిశీర్ణంగా అమలుపరచే యెడల వ్యాపారపు పోటీలో ఢిల్లీలోని కాన్పూరులోని మిల్లుల ఆసాములు నష్టపడగలరు. అందువల్ల ఇండియా గవర్నమెంటువారు యీ భీమాకొరకై ఢిల్లీలోను కాన్పూరులోనుగల ఆసాముల వద్ద నుంచి వారికి జీతాల బట్వాడామీద నూటికి 1¼ వంతున వసూలు చేయుచు దేశంలోని యితర ప్రాంతాలలోని ఫ్యాక్టరీల ఆసాముల వద్దను చిన్నవి తున వసూలు చేయదలంచిరి ఇందు నూలంగా ప్రస్తుతము ఆర ధదళలోరూ 2 కోట్లు వసూలు కాగలదని అంచనా వేయబడెను ఉత్తరోత్తర యీ భీమా స్కీము పూర్తిగా అమలు జరుపబడితే ఇందుకు రకేక 6 రెట్లు వసూలు కాగలదని అంచనా వేస్తున్నారు కాని యీ కార్మిక ఆరోగ్య భీమాచట్టమును ఫ్యాక్టరీల ఆసాములు ప్రతిఘటిస్తున్నారు.

అస్సాం కాంతిశీక కమిటీ

శ్రీ ప్రకాశగారు అధ్యక్షత

[ఆంధ్రపత్రిక విలేఖరి]

ఢిల్లీ మే 16 తూర్పు బెంగాలు నుండి కాంతిశీకులై అస్సాం రాష్ట్రమునకు వచ్చిన జనులకు అస్సాం రాష్ట్రములో తగిన ఆవాస సౌకర్యములను కలుగజేయుట లేదు ఈ విషయమై అస్సాం గవర్నమెంటుకు విజ్ఞప్తింపబడినప్పటికీ అస్సాం గవర్నమెంటువారు ఆవాస సౌకర్యముల గూర్చి శ్రద్ధవహించలేదు ఈ కాంతిశీకులు అస్సాంలోనికి రావడం అస్సాం ప్రభుత్వమునకు యిష్టములేదు అందువల్ల అస్సాంలోని కాంతిశీకుల పునరావాస సౌకర్యముల విషయమై పరిశీలించుటకు ఇండియా గవర్నమెంటు ఒక కమిటీని నియమించెను ఈ కమిటీకి ఇండియా ప్రభుత్వ మంత్రి శ్రీ ప్రకాశగారు అధ్యక్షులుగా నియమింపబడిరి ఇండియా ప్రభుత్వ కాంతిశీక వ్యవహారశాఖ మంత్రి తరపున ఒకరును అస్సాం ప్రభుత్వము తరపున ఇంకొకరును యీకమిటీ సభ్యులుగ నుందురు కమిటీమొత్తమున సభ్యులు ముగ్గురు

రక్షణ కార్యాలయానికి ప్రత్యేక భవనం

న్యూఢిల్లీ మే 21 280 లక్షలతో రక్షణ కార్యాలయానికి ప్రత్యేకంగా ఒకభవంతి నిర్మించాలని భారతప్రభుత్వం అలోచిస్తున్నది

ఆంధ్రనాటక కళాపరిషత్సభల సమాప్తి

పోటీ ప్రదర్శనాలలో పాల్గొన్న రచయితలకు నటీనటులకుబహుమానాలు

(మా ప్రత్యేక విలేఖరి)

తెనాలి మే 18 ఆంధ్ర నాటక కళాపరిషత్తు వార్షికోత్సవాలలో ప్రదర్శింప బడిన నాటక, నాటిక పోటీలలో నెగిచ వారికి నిన్న రాత్రి భరణీపిక్చర్స్ డైరెక్టరు శ్రీ పి ఎస్ రామకృష్ణారావుగారు బహుమానములను ప్రదర్శించిన ఐదు నాటకములలో ప్రథమ బహుమానము డి వి వరసరాజుగారు రచించిన "నాటకం" అను నాటకమున కీయబడినది దీనిని ప్రదర్శించిన విజయవాడ ఉదయిని రాఘవ కళా కేంద్రము వారికి సానం నరసింహారావు కీర్తి-రాజేశ్వరి కప్పు బహుమతి యీయబడెను "నాటకం"లో రామచంద్ర కౌశ్యప కె వెంకటేశ్వరరావు, బి రవీంద్రనాథ్, కె వి యస్ శర్మ నిర్మల, రామన్న పంతులు మాచినేని వెంకటేశ్వరరావు గారలు నటించారు రచయితయైన వరసరాజుగారికి ఆడుసుమిల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు కప్పు ఉత్తమ నటిగా నిర్ణయింప బడిన శ్రీమతి నిర్మలకు భానుమతి రోలింగ్ కప్పు యివ్వబడెను వీరుగాక శ్రీ రామచంద్ర కౌశ్యపకు, రామన్న పంతులు గార్లకు ప్రత్యేక బహుమానము లీయ బడినవి

రెండవ బహుమానమును ఆత్రేయ రచించిన "పరివర్తనము"వ కిచ్చారు దీనిని రాజమండ్రి రాఘవకళా కేంద్రమువారు చేశారు రంగాలంకారములో చూపిన ప్రత్యేక శ్రద్ధకై కూడా వీరికి బహుమతినిచ్చిరి ఇందులో నటించిన డా॥ రాజారావుగారికి వాగేశ్వరరావు రోలింగ్ కప్పును బహుమతి యిచ్చారు కథా నాయకగా నటించిన శ్రీమతి శేషు కుమారికి ప్రత్యేక బహుమాన మీయబడినది, వీరుగాక "కూడు గుడ్డ"లో శేషాచారి పాత్రధరించిన అల్లు రామలింగయ్యగారికి "అన్నా-చెల్లెల్లో" నటించిన శ్రీమతి రామతిలకం కె యస్ చలం గార్లకు ప్రత్యేక బహుమానముల నిచ్చారు. పోటీలో ఈ క్రింది నాటకములు ప్రదర్శింప బడినవి వరసరాజుగారు రచించిన "నాటకం, ఆత్రేయ గారు రచించిన పరివర్తన"; అని పెట్టి సుబ్బారావు గారు రచించిన "గాలి మేడలు' (ఆంధ్ర ఆర్టు థియేటర్ విజయవాడ) పి అవతారం గారు రచించిన "కూడు-గుడ్డ" (పాలకొల్లు రాఘవకళానిలయము) 'పిలిపెట్టి శ్రీరామమూర్తిగారు రచించిన "అన్నా చెల్లెలు' (పాలకొల్లు ఆదర్శనాట్యమండలి)

నాటికలు

నాటికలలో ప్రథమబహుమానము ఆత్రేయగారు రచించిన "ఎవరదొంగ" కు ఇచ్చారు దీనిని ప్రదర్శించిన గుడివాడ ప్రభాకర నాట్యమండలి వారికి ప్రభాకర స్మారక కీల్డు ఇవ్వబడినది దీనిలో నటించిన వారు ఎ వి సుబ్బారావు, పి సుబ్బారావు డి యస్ శాస్త్రి యం సుబ్రహ్మణ్యం, యస్ కేశం పు ఆనర్మోహనరావు, యస్ సుబ్బయ్య, కృష్ణమూర్తి యం యస్ ఆర్ ఆంజనేయులు, అరుణరావు, కృష్ణారావు శేషగిరిరావు మోహన్ దాసు గారలు ఇందులో పి సుబ్బారావుగారు నాటికలలో ఉత్తమ నటుడుగా ఉయ్యూరు కుమారరాజా కప్పును బహూకృతి పొందారు చౌదరి పాత్రధరించిన సుబ్బయ్యగారికి ప్రత్యేక బహుమతి యీయబడెను

రెండవ బహుమానమును పొందిన "పెద మనుష్యులు" నాటిక ఉత్తమ రచనగా నిర్ణయింపబడెను రచయిత పోమంచి యజ్ఞన్న శాస్త్రిగారికి కె వి గోపాలస్వామి బహుమానము రూ (116) ఇచ్చిరి ప్రదర్శించిన వారు, బాపట్ల జాతీయ కళామందిరము శ్రీయుతులు గంగాధరరావు వి యస్ రామారావు, లక్ష్మీబాయి నీతాకుమారి మొదలగువారు నటించారు ఉత్తమ నటిగా నిర్ణయింపబడిన శ్రీమతి లక్ష్మీబాయికి పూర్తిమా రోలింగ్ కప్పును బహుమతి చేశారు వీరుగాక ఆత్మహత్యలో నటించిన శ్రీమతి నిర్మలకు పల్లబూట్లలో నటించిన శ్రీమతి రమాదేవికి, రిక్షావాడుగా వేసిన పినిపెట్టి శ్రీరామమూర్తిగారికి ప్రత్యేక బహుమానము లిచ్చారు పోటీలో పాల్గొనిన నాటికలు సుంకర సత్యనారాయణగారు రచించిన జీతగాడు (విజయవాడ ఆంధ్ర ఆర్టు థియేటరు) వరసరాజుగారు రచించినఆత్మహత్య (విజయవాడ ఉదయిని రాఘవకళాకేంద్రం), పినిపెట్టి శ్రీరామమూర్తిగారు రచించిన రిక్షావాడు (పాపకొల్లు ఆదర్శనాట్యమండలి), ఆత్రేయగారు రచించిన ఎవరదొంగ (గుడివాడ ప్రభాకర నాట్యమండలి), డి సుబ్బరాయ శాస్త్రిగారు రచించిన తిప్పనిసరి (పాలకొల్లు జైహింద్ నాట్యమండలి), అవసరాల సూర్యారావుగారు రచించిన పల్లబూట్లు (విజయనగరం (ప్రజానాట్యమండలి), సోమంచి యజ్ఞన్నశాస్త్రిగారు వ్రాసిన పెద్ద మనుష్యులు (బాపట్లజాతీయ కళామందిరం)

నాటకములలో బహుమతులను దేవులపల్లి కృష్ణశాస్త్రి, జి వి కృష్ణారావు, దాడి గోవిందరాజులు గారలున్నూ నాటికలలో బహుమతులను జమ్ములమడక బుద్ధరాజు శర్మ పండూరి రామకృష్ణమాచార్య గోపారాయశర్మగారలున్నూ నిర్ణయించారు

ఉత్సవములలో నాట్య ప్రదర్శనములు చేసిన పఠీచా, పఠీచాలకు, బందరుఅజాద్ పాఠశాలవిద్యార్థినులకు కూడా బహుమతు లీయబడినవి శైవాదళవతార నృత్యమును ప్రదర్శించారు

వార్షికోత్సవములు నిన్న రాత్రి 2-30 గంటలకు ముగిసినవి శ్రీ వసల సూర్యచంద్రరావు పరిమత్తుతరపున ఆహ్వానపు ఘనువారికి తదితరులకు, ఆహ్వానసంఘముతరపున శ్రీ కనక సుందరశర్మ అందరకును వందనములర్పించారు

ఏప్రిల్‌లో నూలు పంపిణీ

మదరాసు మే 21 ఉత్పత్తి తగినందున మదరాసుకు ఏప్రిల్ నెలలో 138281½ బేళ్ల నూలు అందిందని ప్రభుత్వమువారు నేడొక ప్రకటన చేశారు ఇందులో ఏప్రిల్ నెలలో చేనేత వర్గాలకు 12279½ బేళ్లు ఇతరులకు 1549 బేళ్లు కుంచబడిందనికూడా తెలిపారు

రేడియో

మే 24 గురువారం

విజయవాడ

ఉ 7 తెలుగున వా 7-15 మద్రాసు (బి) వరె 7 30 మద్రాసు వరె 8 ఆ గమున వా

మ 1 మద్రాసు (బి) వరె 1-30 ఆంగ్లమున వా 1-40 హిందీలో వా 1-50 తెలుగున వా 4 చిత్రవాణి (శ) పాశాళైరవి రమణేశ్వర మల్లీలమ్మ కళ షావుకారు డి గి దహేజ్ మసాల్ మినా జార్

సా 5-30 శ్రమ వర్యశాస్త్రి వయోలిన్ 6 ఆ గమున వా 6-10 సాంఘిక ప్రకటనలు వాతావరణము 6-20 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా 6-30 గ్రామసుల కార్యక్రమము వ్యవసాయగోష్ఠి తలిరరణి గేయము విశేషాలేమిటి ప్రకటనలు దరలు వాతావరణము 7 తెలుగున వా 7-15 గ్రామసు కార్యక్రమము గీతావళి మలాది అన్నపూర్ణ 7-30 వ గీత కీర్తన 7-45 ధ్రాక్షారామ ఆముక్త మాల్యద అధారగా రచి చిన నాటక రచన పింజమూరి శరరామారావు 8-15 శ్రమ వర్యశాస్త్రి వయోలిన్ 8-30 వ ఎస్ ఎస్ రామమోహనీబాయ్ 9 ఆ గమున వా 9-15 వ ఎస్ ఎస్ రామమోహనీబాయ్ 9 30 ముగి పు

మద్రాసు (ఎ)

ఉ 7 స్వాగతము 7-15 శ్రమిళ శ్రమ వ వా 7-30 బలూర్ కృష్ణా 8 ఆ గమున వా

మ 12 30 పి ంబోదర లాగవరర్ 1 మహిళా మరరి 1-30 ఆ గమున వా 1-40 హిందీలో వా॥ 1-50 ఫిర్మ్ వ గీతము (రి) ఎమ్. ఎల్ వస తతమరి ఎమ్ ఎమ్ ద డపాణి దేశగర్ శ ఎమ్ దురాని 2 తమిళమున వా 2-10 హిందీపాఠము (తమిళమున) 5-20 గాన మ జరి (రి) 4 మద్రాసు (బి) వరె 4 30 పాశ్చాత్య వ గీతము (రి)

సా 5 30 ఎస్ నారాయణస్వామిపిళ్ళై నాదస్వర 6 ఆ గమున వా॥ 6-10 సాంఘిక ప్రకటనలు వాతావరణము వాణిజ్య వా (ఆ గమున) 6 20 పై రేడియో 7 కారి నెట్ వి యస్ విద్యాంసుడు 7-15 తమిళమున వా 7-30 తమిళమున వ్రస గము 7-45 మద్రాసు (బి) వరె 8-15 తిరుచ్చివరె 9 ఆ గమున వా 9-15 పైరేడియో త ఆ గమున వ్రస గము కె ఎమ్ బాలసుబ్రహ్మణ్యమ్ 9-30 మద్రాసు (బి) వరె 10 పాశ్చాత్య వ గీతము (రి) 10-30 ముగి పు.

మద్రాసు (బి)

ఉ 7 తెలుగున వా 7-15 అన త మ్మి శతకోవర (రి) 7 30 మద్రాసు (ఎ) వరె

మ 12 కార్మికుల కార్యక్రమము 12-30 మద్రాసు (ఎ) వరె 1 గీతమాలిక (రి) 1 30 మద్రాసు (ఎ) వరె 1-40 ఫిర్మ్ వ గీతము (రి) కె వి జానకి ఎమ్ ఎస్ వరోజిని ఉమాదేవి 1-50 తెలుగున వా 2 దిల్లీలో విలయ విద్యా సుధ 2-10 హిందీ పాఠము 2-30 మద్రాసు (ఎ) వరె 4 ఎస్ ఆ రాజమ్మాళ్ 4 30 మద్రాసు (ఎ) వరె

సా 5 30 మద్రాసు (ఎ) వరె 6-20సాయ వ గీత (రి) 6-30 గ్రామసుల కార్యక్రమము వ్యవసాయగోష్ఠి తలిరరణి – గేయము విశేషాలేమిటి ప్రకటనలు దరలు వాతావరణము 7 తెలుగున వా 7-15 గ్రామసుల కార్యక్రమము గీతావళి మలాది అన్నపూర్ణ 7-30 తిరిక వ్రస గము జాకర్ బోగరాజు వటాళి సీతారామయ్య 7-45 గీతము ఆర్ (రి) 8 తిరుచ్చి వరె 8 15 మద్రాసు (ఎ) వరె 9 30 తిరుమ డ్రాయల్ శ్రీనివాస 10 పిపీహాపాలు (రి) స్వరమరత్నమాల వ్రసన్న నామిరుపర్ కృపవిజయ జాన పొదరి పోటీలాలి అవర్ హామారీ మండల్ 10-30 ముగి పు.

హైదరాబాద్

ఉ 7 తెలుగున వా 7-15 నేటి కార్యక్రమ సమీక్ష (హిందీలో) 7-20 పి చెప్ప 7-50 తెలుగుపిరలు (రి) 8 ఆ గమున వా 8-15 శాస్త్రీయ వ గీతము కారాబాయ్ గడగ్‌కర్ 8 40 వయోలిన్ వర్ బైరవి ఆ జాపి మాత్మాన్ 8 50 తుమ్రీ పి శ్రీ కరరావు 9 ఉదూలో వా

మ 12 30 శాస్త్రీయ సంగీత్ (రి) 12 50 మహారాష్ట్రమున వా 1 శ్రీ వంసార్ 1-30 ఆ మున వా 1-40 వయోలిన్ (రి) 1-50 తెలుగున వా॥

సా 5-30 జాలంధర దేశదేశాల కథలు చైనా ఇపాక్ అడేషియా ఉర్కీ ఇండియా ఇంగ్లండు బాగోన్ 6 ఆ గమున వా 6-10 సాంఘిక ప్రకటనలు 6 20 శాస్త్రీయ సంగీత కారాబాయ్ గడగ్‌కర్ 6-45 గ్రామసీమ 7 తెలుగున వా 7-15 గ్రామసుల ఎ దమాపురం తికారుంతో పూర్చిన నాటక రచన ఎలా శేషస్వామి విచాలు మారెడ్ దరలు వాతావరణము 7-45 కన్నడ మున వా 8 ఉదూలో వా 8 15 వ సార్ వ్రక పొదిలో ప్రవ వార్తా సమీక్ష త్రీరామశర్మ 8-30 గీత శ్రీ కరరావు 8-40 విశ్వ విద్యాలయాల కు ఇ మునలా రచయితలు భామనే పోరీ ప్రసే గము కె (గ్రిగ్స్ బి బి సి సి సర్వీస్) 9 ఆ గ్లమున వా 9-15 హిందీలో వా॥ 9 30 రక్షి దా ఉదూలో నాటిక రచన రాశే ప్రసి గు పేషి 10 శాస్త్రీయ సంగీతము కారాబాయ్ గడగ్‌కర్ 10-45 ముగి పు.

మదరాసు ధరలు

మదరాసు మే 22

బంగారు పెడి నేటి మధ్యాహ్న 1 గ ఆకు పవరను 1 కి ఎత్తరుకొమ్మ పేల్పుటాకుతోపవా రు 80 4 0 పెటాంగారు తుం 116 4 0 మూస బంగారు 115 8 0 పీమపెడి తుం 100 కి (పెడి) 204 8 0 పెడితుం 1 కి 8 1 0

వేరుశనగ: (531 పౌ 1 కి ఎక్కువకొస్తాగి గుండ పెడీస్ పేల్పుటాకులో వవా) కొత్త పెడి కొరమండల్ 230 234 తి డు 239 241 వేరుశనగగూడె ఎక్కువెలో ఏలో 3% నామినల్ (500 పౌ) డు 471 472 పెకాయ మూడె (37½ పౌండుల గల బస్తా) ఒకటికి కేరళా తి డు 40 0 9 కాలికట్ డు 39-12-9

అముదం

500 పౌండుల గల బారువ ఒకటికి తిరువనూర్ డు. 535 0 0 పర్సారావోం డు 550 0 0

పండదారు

బంపోరెడ్ డు 99 5-9

బొంబాయి వెండి బంగారు మార్కెట్

బొంబాయి మే 22 నేటి మధ్యాహ్నం 2 గంటకు బొంబాయి వెండి బంగారు మార్కెటు ధరలు ఈ విధముగా ఉన్నవి వెండి (100 తు) రు 208-0 0, బంగారం(తు)రు. 115-10 0½ నవర్సు 1 కి రు 79 4 0

మొక్కపాటివారి హాస్యరచనలు

మొదటివారి పుస్తకాలుగా వచ్చాయి వస్తున్నాయి ఇంకా కొన్ని

ముందు తెప్పించండి. చదవండి

బారిస్టర్ పార్వతీశం (మొదటి భాగం)	ప్రతి రు 1—4—0
ముక్కుబడి ఇంకా ఇతర నాటికలు	ప్రతి రు 2—0—0
కన్నవి—విన్నవి కథలు (మొదటి భాగం)	ప్రతి రు 1—8—0

ప్రతులకు గాని వ్యాపార మరతులకు గాని

మొక్కపాటివారు, అడ్మిరాలిటీ హౌస్,
మైలాపూర్ - మద్రాసు 4

బి. ఐ. ఎస్. ఎన్. కం. లి.
ఎస్. ఎస్. "రజూలా"

మద్రాసు - నాగపట్నం - పెనాంగ్ - సింగపూర్

మద్రాసు నుండి బయలుదేరు తేది	1951 జూన్ 7
నాగపట్నం నుండి బయలుదేరు తేది	1951 జూన్ 8

పెనాంగు సింగపూరులకు ప్రయాణికులను తీసికొనిపోవును

ఒకటవ తరగతి, రెండో తరగతి చోటము బాగా లభించును

పెనాంగు, పోర్టు స్వెట్టెన్‌హాం, సింగపూరులకు పరాసరి రవాణాకు సరుకులు తీసికొనబడును హాంగ్‌కాక్, హాంగ్‌కాంగ్, జపాన్‌లకును, దూర ప్రాచ్యములో ఇతర గమ్యస్థానములకును సింగపూరు వద్ద ట్రాన్సిట్ పెంటుతో సరుకులు తీసికొనబడును

బయలుదేరు తేదీన ఉ 6 గంటల తరువాత ఎట్టి సరుకులుగాని ఎక్కించుకొనబడవు

ఇతర వివరములకు దిగువవారికి వ్రాయగోరెదము -

బిన్నీ & కో (మద్రాసు) లిమిటెడ్, 7 ఆర్మీనియన్ వీధి, మద్రాసు | మధుర కంపెనీ లిమిటెడ్, ఫ్లాట్లైక్ బీచిరోడ్డు నాగపట్నం

24 హెచ్ పి (పేవరైజ్డ్ ఆయిల్)

ఫెర్‌గూసన్ ట్రాక్టరు

ఉచితమైన సర్వీసుతో సులభ గానూ ధృఢంగానూ తేలికగా నడిపించబడు ట్రాక్టర్లు కావలసిన ఆధునిక వ్యవసాయదారునకు యిప్పుడు ఫెర్‌గూసన్ ట్రాక్టర్లు, పరికరాలు అత్యావశ్యకములై వున్నవి మీ సమీపమున గల డీలరు నడిగి పరికరాల వివరములను పొందవచ్చును

మద్రాసు డీలర్ల డిపోవద్ద రూ 6 900/-

డీలర్లు:
కమాని యింజనీరింగ్ కార్పొరేషన్ లిమిటెడ్,
పాకార్ మార్కెట్, 3 తోట్టు వీధి,
బ్రాడ్వే, మద్రాసు-2

FERGUSON SYSTEM

వివేకవంతులైనవారు

ఒరిజినల్ మార్కు
పరిచూసు కొన్న
తర్వాత కొనెదరు

EAGLE BRAND

ఎప్పుడు ఈగిల్ బ్రాండ్ గుడి నే కొనండి అని పొమ్ముకు పూర్తిగా ప్రతిన మిచ్చును అన్ని పోళ్ల లోను డీలరదరివరను దొరకును లోకదరలకు వ్రాయండి.

CHITALIA BROTHERS
13-14/111 లాలామార్కెట్ దేవరాజ్ మొదలి వీధి మద్రాసు-3.
Bhagatwadi Bhuleshwar Bombay 2

గొప్ప: కిట్టూ నిన్నెందుకు మేనేజరు తిట్టేరు

కిట్టు: నా స్టేటుమెంటులో తప్పులుండబట్టి నేను నిర్లక్ష్యముగా పని చేస్తానని తిట్టేడు అలసటచే పనిమీద నిదానము ఉంచలేక పోతున్నాను ఏమీ చేయుటకు తోచలేదు.

గొప్ప: బహుశా నీకు నేను మధ్యాహ్నము టి" త్రాగేది తెలిసే ఉంటుంది దానివల్ల అలసటపోయి మరుకుగా ఉంటున్నది నీవుకూడ రేపటినుంచి టి త్రాగితే అంతా సరిగ్గా ఉంటుంది.

ఏమిటి! ఈ 'టి !' అది ఖర్చు తక్కువగు దేశీయ పానీయము అది అలసటను పోగొట్టును సులభముగా తయారు చేయవచ్చును అన్ని చోట్లా దొరకును ఒక కప్పు త్రాగుతే దాని విలువ మీకే తెలుస్తుంది.

టి

పెంటలో "టి" పోర్డువారిచే ప్రచురింపబడి

కొత్తది!

ఇదుగో!

మోరిస్ మైనర్‌ను నడుపునపుడు పెద్ద మోటార్లలోగల ఉత్తమ సౌకర్యాలను పేటెంటు మీకు కోల్పోనవసరం లేదు ఇది ఒకహాత్మస్వరూపంలో ఉన్న పెద్ద మోటారన్న మాటే. పలుగురు కూర్చుండవచ్చును సామాను ఉంచదానికై 7 మనవు డుగుల స్థలం ప్రత్యేకించబడినది సాధారణ మోటారు నడుపుటకై టార్పాడో స్వతంత్రమైన మండు చక్రపు అమర్పు సౌకర్యం కలదు మోటారును నిలిపి ఉంచడం తేలికే గరాజ్‌లో ఉంచడమూ తేలికే పొదుపు విషయమై ఆలోచించినా గ్యాలెన్ పెట్రోలుతో 35 40 మైళ్ల ప్రయాణం చేయవచ్చును అనగా మీరు ఖర్చుపెట్టిన సొమ్ముకే హెచ్చుమైళ్ల ప్రయాణం చేయవచ్చు నన్నమాట.

4 తలుపుల మోరిస్ మైనర్



ప్రపంచంలో లభించే అత్యుత్కృష్టమైన చిన్న కారులో మీరు ఒకసారి ప్రయాణంచేసి, దానిని పరిశీలించడానికి మీకు అవకాశం ఇవ్వండి

అడిసన్ అండ్ కో లిమిటెడ్.

మద్రాసు, బెంగుళూరు, కోయంబత్తూరు, బెల్లింగ్టన్, ఇంకను విక్రయించి సర్వీసు చేయు డిస్ట్రిక్టు డీలర్లు

M 34

Edited Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press No 7 Thambu Chetty St, Madras.